
16లో...

## మణుగూరు కోర్టును సందర్శించిన హైకోర్టు జస్టిస్ డాక్టర్ రాధారాణి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 28, నవంబర్ 2022 16 పేజీలు


2లో...



**కొత్తగూడెం, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా 2018లో గెలిచిన టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసి ఏడాదికి పైగా కావస్తోంది. ఈ క్రమంలో ఎన్నికలు తక్షణమే నిర్వహిం చాలని వివిధ కార్మిక సంఘాల డిమాండ్‌తో పాటు పలువురు కోర్టు మెట్లెక్కడం కూడా జరిగింది. కాగా ఎన్నికల విషయమై ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఎటూ తేల్చలేకుండా సింగరేణి సంస్థ కాలం గడుపుతోందని వివిధ కార్మిక సంఘాల్లోంచి విమర్శలు గుప్పుమంటున్నాయి.

## సింగరేణి ఎన్నికలపై..

# కదలిక

**గుర్తింపు ఎన్నికలపై ఆసక్తిగా కార్మికలోకం**

**సింగరేణిలో సీఎం యాత్రకు టీబీజీకేఎస్ శ్రీకారం.?**

ఇటీవలే కేంద్ర కార్మిక శాఖ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, డిసెంబర్ 9వరకు నిర్ణయం చెప్పాలని కండిషన్ పెట్టింది. దీంతో సంస్థ గుర్తింపు ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని సింగోంణి వ్యాప్తంగా గుర్తింపునకు కార్మిక లోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

మొదటి గుర్తింపులో నేరవేరని


2లో...

## ఆరు రోజుల తర్వాత..

# అడవి బాట

**- అడవి నుంచి వెళ్లాలని గొత్తికోయలకు నోటీసులు జారీ**

**- సిబ్బందికి మనోధైర్యాన్ని నింపిన ఎఫ్‌డీవో**

**చంద్రుగొండ, నవంబర్ 27 - ప్రభాతవార్త:**

సరిగ్గా ఆరు రోజులు తర్వాత ఫారెస్టు అధికారులు అడవిబాట పట్టారు. ఫారెస్టు సిబ్బందిలో మనో ధైర్యాన్ని నింపుతూ అడవి సందర్శించిన ఎఫ్‌డీవో అప్పయ్య ఆదివారం తమ సిబ్బందితో కలిసి అడవిని పరిశీలించారు. చంద్రుగొండ ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు మంగళ వారం హత్యకు గురైన రోజు నుంచి ఫారెస్టు సిబ్బంది తమ బాస్ మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పటి వరకు తమతో పాటు ఉన్న ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు మృతికి సిబ్బంది మర్చిపోలేక పోతున్నారు. ఆదివారం అడవిని పరిశీలించిన అప్పయ్య గొత్తికోయలు అడవిని వదిలి వెళ్లాలని నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తుంది. అందులోనే భాగంగా నోటీసులు విషయంపై ఎఫ్‌డీవో అప్పయ్యను వివరణ కోరగా ఎవరైనా అడవిలో ఉన్న వారిని బయటికి తరలించే క్రమంలో నోటీసులు జారీ చేసి తరలించడం జరుగుతుందన్నారు. అందులోనే భాగంగా గతంలోనే శ్రీనివాసరావు ఉన్న టైంలోనే ఇచ్చిన నోటీసులు ఆధారంగానే అడవి వదిలి వెళ్లాలని గొత్తకోయలకు చెప్పినట్లు ఆయన సమాధానం ఇచ్చారు.

## పినపాకకు

# మహర్ధశ

**రూ.100 కోట్లు స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు**

**పినపాకపై సీఎం కేసీఆర్ స్పెషల్ ఫోకస్**

**మణుగూరు, ప్రభాతవార్త :** పినపాక నియోజకవర్గంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. పినపాక ఏజెన్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసింది. దీంతో నియోజకవర్గానికి మహర్ధశ పట్టనున్నది. ఇటీవల మోయినాబాద్ ఫాం హౌజ్ వ్యవహారంలో సీఎం కేసీఆర్‌కు ప్రభు త్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ

2లో..



# పాపం పంచాయతీ కార్యదర్శులు

9లో...

**ఒకవైపు పని ఒత్తిడి... మరోవైపు సూటిపోటి మాటలు**

**- కార్యదర్శుల కష్టాలతో ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు**






2లో..

## అమరుల త్యాగాలను ఎత్తిపెడుతూ ఉద్యమ ఆకాంక్షలను సాగిద్దాం

**ప్రజా కళాకారుని విమలక్క**


2లో...

## మగ్గుతున్న మున్సిపాలిటీ

**నిర్లక్ష్యం ఒకరిది... శిక్ష మరొకరికా...**

**కనుమరుగైన కాంట్రాక్టర్**

**ప్రధాన రహదారిలో మగ్గుతున్న సైడ్ డ్రైన్**

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు**

**కమిషనర్ సార్ దృష్టి సారించండి**

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఎంజీరోడ్ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది... వందల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి... ఎప్పుడూ ఖాళీ అనేది ఉండి...

# సింగరేణి ఎన్నికలపై కదలిక

(మొదటి పేజీ తరువాయి..)

**సమస్యలు :**

తెలంగాణ ఏర్పడిన అనంతరం మొదటిసారిగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్‌ను కార్మికులు అధిక మెజార్టీతో గెలిపిం చారు. అయితే టీబీజీకేఎస్ పదవి కాలంలో కార్మికులకు కోరుకు న్నంతగా న్యాయం జరుగకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. అంతే కాదు సింగరేణిలోని కార్మి కుల సమస్యలపై గెలిచిన గుర్తింపు సంఘంతో పాటు తాను కూడా ప్రత్యేక శ్రద్ద పెట్టలేదని సీఎం కేసీఆర్ తానే స్వయంగా కార్మికు లతో గత ఎన్నికల సమయంలో 2017అక్టోబర్ 8న ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఒప్పుకున్నారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మికుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్క రించడంలో గుర్తింపు సంఘంతో పాటు తాను విఫలమయ్యామని ఈక్రమంలో తానే ప్రత్యేక దృష్టితో సమస్యలను పరిష్కరిస్తానని ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీ.. హామీగానే ఉంది.

**సభ్యత్వంతో సంబంధం లేకుండా న్యాయమెక్కడ.?:**

రెండు సార్లూ టీబీజీకేఎస్ కార్మికుల దయతోనే గెలిచింది. అయితే ప్రస్తుతం కార్మికుడు క్వార్టర్ మారితే పర్సనల్ విభాగంలో లంచం.? గనుల్లోంచి పైన డ్యూటీకి కావాలంటే సెక్రటరీకి లంచం.? ఈక్రమంలో సంఘంలో సభ్యత్వంతో సంబంధం లేకుండా ప్రతి కార్మికునికి తక్షణ న్యాయం జరిగేలా కృషి చేయడమే లక్ష్యమని, అదే విధంగా కంపెనీ ఆసుపత్రుల్లో డాక్టర్ల విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ప్రత్యేక పరిశీలనలు 2017నాటి కార్మిక ఆత్మీయ సమ్మేళనంలో స్వయంగా సీఎం పేర్కొనడం వంటివి అటకెక్కాయి.? వాటికి ఉదాహరణలే బంగారు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని అధికారుల తీరు స్థానిక సెంటినరీకాలనీ ఆర్జీ3 డిస్పెన్సరీలో అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజెక్టులోని ఇద్దరు కార్మికులకు డిప్యూటేషన్ లేటర్లు లేకుండా అధికారుల ఫైరవీలతో రెండు సంవత్స రాలకు పైగా విధులు నిర్వహించడం.? అనధికారికంగా కొనసాగుతున్నారని కథనాలు రావడంతో కార్మికులను గనిలో దించుతున్నారు అధికారులు. క్వారీ అనధికారికంగా కొనసాగిన సమయంలో ఏవరికైన ఏమైన జరిగితే ఏవరిది బాధ్యత.? రెండు సంవత్సరాలకు పైగా ఈ తంతు జరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలేవి.? ముదుపుల వ్యవహారమే కారణామా అని వివిధ కార్మిక సంఘాల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.

అదే విధంగా గత సెప్టెంబర్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు హక్కుల సాధనకు నిరవధిక సమ్మె చేస్తే సమ్మెను ఆర్జీ3 ఏరియాలోని ఆఫీస్‌బాయ్‌లు పాల్గొన్నారు. సమ్మె కాలం అనంతరం ఆర్జీ3 ఏరియాలో ఏళ్ళుగా బదిలీ కాకుండా పాతుకుపోయిన ఇద్దరు అధికారుల పైలోగుట్టుతో పై స్థాయి అధికారులకు తప్పుడు నివేధికలు సమర్పించి కార్మికులను కుదించి వారికి కడుపుకోత మిగిలిచడంలో కీలకంగా పని చేశారని విమర్శలు గుప్పుమంటున్నాయి, అదే విధంగా ఆర్జీ3 ఏరియాలోని ఓ కార్మికునికి సమాచారం లేకుండా డైరెక్టర్ స్థాయిలో ట్రాన్స్‌ఫర్ చేయడం.? ఇటీవలే మహిళలు క్వార్టర్లో నెలకొన్న సమస్యలపై జీయంకు విన్నవించడంకు వస్తే ఒకరు నిర్లక్ష్యంగా (దురుసుగా) మాట్లాడటం.? స్వయంగా ఆ మహిళ ఎస్ఓటూ జీయం ముందు ఆవేదన వ్యక్తం చేయడం కొస మేరుపు. కానీ చర్యలు మాత్రం శూన్యం. అదే విధంగా భూ నిర్వాసిత కార్మికులు కోరుకున్న చోట పోస్టింగులు ఇవ్వకపోవడంతో పాటు ఆయా భూ నిర్వాసిత కార్మికులను కిచపర్చి ఆర్జీ3 ఏరియాల్లో ఏళ్ళుగా బదిలీ కాకుండా పాతుకుపోయిన పలువురు అధికారులు మాట్లాడటం.? టీబీజీకేఎస్‌లో సభ్యత్వంతో సంబంధం లేకుండా సీఎం ఇచ్చిన హామీ న్యాయమేక్కడో.? ఆర్జీ3 ఏరియలో అడ్డంపడుతోందని ఆయా కార్మికుల్లోంచి, నాయకుల్లోంచి గుసగుసలు గుప్పుమంటున్నాయి.

**సింగరేణిలో సీఎం యాత్రకు టీబీజీకేఎస్ శ్రీకారం.?**

2017లో సింగరేణి కార్మికులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం ప్రకటించారు. స్వయంగా తానే సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా యాత్రను చేస్తానని కార్మికుల్లో ఉన్న సమస్యల్ని క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ ఇచ్చారు. ఈ హామీ ఇచ్చి ఐదేళ్ల గడుస్తున్న ఈ దిశగా అడుగులు పడలేదు. ఈ క్రమంలో ఎన్నికల జరిగేతే ఓటమి తప్పదని ఈ సంఘం నాయకుల్లోంచి వినిపిస్తోంది. ఈ క్రమంలో టీబీజీకేఎస్‌లో ఉన్న ముఖ్యనాయకులు ఎక్కువగా పెద్దపల్లి జిల్లా రామగుండం డివిజన్‌లోనే ఉడటంతో ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయంను తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. సీఎంతో సింగరేణిలోని ఏదో ఒక ఏరియాలో సీఎం యాత్రకు శ్రీకారం చుట్టాలని అది గుర్తింపు ఎన్నికల ప్రకటన ముందే (జగిత్యాల జిల్లా 7న నూతన కలెక్టర్ కార్యాలయం) క్రమంలో చేపట్టి కార్మికుల్లో టీబీజీకేఎస్ సంఘంపై నమ్మకం కలిగించి మూడో దఫా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలవాలని భావిస్తోందని తెలుస్తోంది.?

# మగ్గుతున్న మున్సిపాలిటీ పనులు...

(మొదటి పేజీ తరువాయి..)

అయితే వార్డుల్లోని మురుగు నీరంతా డ్రైనేజీలు లేకపోవడంతో ప్రధాన రహదారిపైకి వస్తుండటం, అండర్ బ్రిడ్జిలోకి చేరుతుండటంతో ప్రయాణీకులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో ఈ సమస్యకుశాశ్వత పరిష్కారం చూపించాలనే సంకల్పంతో అధికారులు ప్రధాన రహదారి పక్కన కాలువ తీయించారు. సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు., కానీ ఆదిలోనే ఈపనులకు హంసపాదం ఏర్పడిందనే చెప్పక తప్పదు లేదు. సుమారు 15 రోజులు కావస్తున్నా పనులు ప్రారంభించకపోవడంతో స్థానికులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ కనుమరుగైపోయాడని, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కాలువ తీయకుండా వదిలేసినా బాగుండేదని, కానీ కాలువ తీయడం వల్ల మురుగునీరంతా చేరి మరింత దుర్వాసన వెదజల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన మున్సిపాలిటీ వారు డ్రైనేజీ నిర్మాణం కోసం తీసిన కాలువలు సుమారు నెల రోజులు పైబడి ఈ డ్రైనేజీలు తవ్వి వదిలిపెట్టారు. నేటికీ వర్కు మొదలు పెట్టకపోవడం వల్ల ప్రజలు దోమల బారిన పడి జ్వరాల పాలవుతున్నారు. తక్షణం మున్సిపాలిటీ వారు స్పందించి కాలువ పనులు మొదలు పెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**- నిర్లక్ష్యం ఒకరిది... శిక్ష మరొకరికా...**

ఈ సైడ్ డ్రైన్ పనులకు గత వారం రోజుల క్రితం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అయినా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మాత్రం తనకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నాడు. పనులు ప్రారంభించకపోగా అసలు ఎలాంటి మెటీరియల్ కూడా తెప్పించకుండా గమ్మున ఉన్నాడు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. అసలు పనులు చేయని వారు ఎందుకు కాలువ తీసి వదిలేశారంటూ నిలదీస్తున్నారు. స్వయానా ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా, త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించినా ఆయన ఆదేశాలు బేఖాతరు చేస్తూ పనులు చేపట్టడం లేదంటూ ఆరోపణలు వస్తున్నాయి. అయితే కాంట్రాక్టర్‌కు ఈ నిధులు సరిపోవడం లేదా.. లేక ఎక్కువ డబ్బులు ఇస్తేనే పనులు చేయాలని ఆలోచించి ఉన్నాడో ఏమో కానీ పనులను ఇప్పటి వరకు ప్రారంభించకపోవడం వెనుక అసలు వాస్తవాలు ఏమీ దాగిఉన్నాయో అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

**- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు**

అభివృద్ధి పనులంటేనే మనం అర్థం చేసుకోవాలి అవి నత్తనడకన సాగుతాయని... ఎందుకంటే అధికారుల తీరు కూడా అలానే ఉంది. దగ్గరుండి పనులు చేయించి త్వరితగతిన పూర్తి చేయించాల్సిన సంబంధిత మున్సిపల్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే చెప్పాలి. కాలువ తీయించి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు అసలు పనుల్లో ఎలాంటి పరోగతి లేదు. పురోగతి కాదు కదా అసలు పనులకు సంబంధించిన ఎలాంటి మెటీరియల్‌ని కూడా తెప్పించలేదు. అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోతే ఆ కాంట్రాక్టును రద్దు చేసి కొత్త వారికి ఇవ్వాల్సి ఉన్నా కానీ అధికారులు మాత్రం ఎందుకు అలా చర్యలు తీసుకోవడం లేదంటూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పనులు ప్రారంభించకపోవడం వెనుక ఆంతర్యమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ రఘు ప్రత్యేక చొరవ చూపి అయినా ఈ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలన : అర్డీఓ రమేష్

నెల్లికుదురు,నవంబర్ 27,ప్రభాతవార్త

ఓటర్ దినోత్సవంను పురస్కరించుకుని తొర్రూరు ఆర్డీఓ రమేష్,స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్‌రావుతో కలిసి మండలంలోని వావిలాల గ్రామంలోని 162వ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... 18సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్ల నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్,అర్ఐ యాకుబ్‌పాష,బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.



# పినపాకకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మరింత దగ్గరయ్యారు. ప్రతి నిత్యం సీఎం కేసీఆర్‌తో రేగా టచ్‌లో ఉంటున్నారు. దీంతో సీఎం ప్రత్యేక నిధుల నుండి స్పెషల్ డెవలప్‌మెంట్ కోసం రూ.100 కోట్లు మంజూరు చేస్తూ శనివారం రాత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. బీటీ, సీసీ రోడ్లు, కల్వర్టులు, సైడ్‌డ్రైన్ల నిర్మాణం, మణుగూరు ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ, మోడల్ మార్కెట్‌లతోపాటు 31 డెవలప్‌మెంట్ వర్కులకు రూ.100 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరో దఫా మరిన్ని అభివృద్ధి పనుల కోసం పెద్ద మొత్తంలో నిధులు రానున్నట్లు ప్రభుత్వ విప్ రేగా తెలిపారు.

**సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా వంద కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం పార్టీ శ్రేణులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పినపాక ఏజెన్సీ అభివృద్ధి కోసం వంద కోట్ల నిధులు సాధించినందుకు పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మం డల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, తాళ్ళపల్లి యాదగిరిగౌడ్, జి.కోటేశ్వరరావు, ప్రభుదాసు, ఎడ్ల శ్రీను, వెంక టరెడ్డి, హిఙ్రాయిల్, జావీద్‌పాషా, సంజీవరావు, బాబ్‌జానీ, గంగవరపు రమేష్, రాజ్‌కుమార్, రవి, రమణ, రమేష్, విక్రమ్, రామకోటి, సృజన్, పాకాల రమాదేవి, తుంగలచంద్రకళ, శ్రీను, సురేష్, చంద్రకళ పాల్గొన్నారు.

# అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

కన్నాయిగూడెం, నవంబర్ 27, ప్రభాతవార్త :

అద్దె భవనాలు, ఇరుకు గదులు, కొన్నిచోట్ల శీతల వ్యవస్థలో చేరుకున్న వైనం ఇటువంటి అసౌకర్యాల కన్నాయిగూడెం మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతుంది. సొంత భవనాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు మోక్షం లభించడం లేదు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహించడం వల్ల తమ పిల్లలకు ఇక్కడ అనుకూలంగా ఉండడంలేదంటూ వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో చాలా మంది పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించేందుకు ఆసక్తి చూపించడం లేదు. ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమశాఖ ద్వారా గర్భిణులకు,బాలింతలు, చిన్న పిల్లల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నప్పటికీ వాటి అందించే కేంద్రాల్లో మాత్రం సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు చదువు చెప్పడం, ఆటలు ఆడించడం, నిద్రపుచ్చడం వంటివి చేయాల్సి ఉంటుంది. అయితే అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో ఉండటంతో నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. చిన్నచిన్న ఇరుకు గదులు కావడంతో పిల్లలు ఉండలేని పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల నీటి వసతిలేక బయటకు వెళ్లి తేవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి కొత్త భవనాలు మంజూరు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త

భూపాలపల్లి మం డలం జంగేడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెద్దకుంటపల్లి, వేశా లపల్లి గ్రామంలో ఏర్పా టు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ఎంఎల్ఎ గండ్ర వెం కటరమణారెడ్డి ప్రార oభించారు. అనంతరం పట్టణంలోని సుభాష్‌కాలనీ గ్రౌండ్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేక ల సంపత్‌కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలు ప్రారంభం

భూపాలపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో రాజు మెమోరియల్ మూడు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు బనియన్స్ పంపిణీ చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, కౌన్సిలర్‌లు బద్ది సమ్మయ్య, ముంజాల రవీందర్ పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో బంగారు పతకం

నెల్లికుదురు(పెద్దవంగర),నవంబర్ 27,ప్రభాతవార్త

జాతీయ కరాటే పోటీల్లో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన జలగం రమా - సురేందర్‌ల కుమార్తె జల గం అను బంగారు పత కాన్ని సాధించింది. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని సుబ్బయిపల్లిలో సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అను ఇటీవల హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కేసరిచందర్ మెమోరియల్ జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ 2022 సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సుమారు 2500 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులంతా ఆరోగ్యంగా ఉండాలనేది సంస్థ లక్ష్యం

**సత్తుపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:** ఆర్టీసీ సంస్థలో ఉద్యోగులంతా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, గౌరవనీయులు సజ్జనార్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో ఆదివారం గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ శిబిరాన్ని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. హెల్త్ మరియు ఫిట్‌నెస్ ఛాలెంజ్ మెడికల్ ఆఫ్‌క్యాంపు నందు 17 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వీటిలో ముఖ్యంగా ఈసీజీ, షుగర్, బీపీ, క్రియాటిన్, కొలెస్ట్రాల్ టెస్ట్ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ ఉద్యోగులందరికీ జనరల్ హెల్త్ ప్రొఫైలింగ్ మరియు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, సూపరిండెంట్ జయరాజు, ఏఎంఎఫ్ నారాయణ, డాక్టర్ సుప్రజ, ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కిరణ్ బాబు, రేణుక, ఏడీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘికాలకు అడ్డా పల్లె ప్రకృతి వనం

## గంజాయికి బానిస అవుతున్న యువత

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయితీలో ఉన్న పల్లె ప్రకృతివనం అసంగిక కార్యక్రమాలకు అడ్డాగా నిలుస్తుంది. పిండిప్రోలు గ్రామంలో ఉన్న కొందరు యువకులు పగలు, రాత్రి తేడా లేకుండా పల్లె ప్రకృతి వనంలో గంజాయి, మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి గ్రామానికి మంచి పేరు తీసుకురావాల్సిన యువకులు ఆదిలోనే గంజాయికి బానిసవుతున్నారు. ఎక్కడ అభివృద్ధి చెందిన నగరాల్లో పబ్బులలో గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలు నిలయంగా ఉండే సంస్కృతి ఇప్పుడు పల్లెల్లో కనిపిస్తుంది. దేశ భవిష్యతునత యువకుల పైన ఉందని మన పెద్దలు చెప్తున్న అది ఆచరణలో సాధ్యం కావట్లేదు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రానికి కోతవీడు దూరంలో ఉన్న పిండిప్రోలు గ్రామంలో యువకులు గంజాయి చేయిస్తూ గ్రామాల్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. గతంలో ప్రజలపై దాడి చేసిన సంఘటన ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారు. గతంలో ప్రజలపై దాడి చేసిన సంఘటన ఎన్నో ఉన్నాయి. గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన యువత మాత్రం మారట్లేదు. గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని కేంద్రంగా చేసుకొని ప్లాస్టిక్ డబ్బాలో గంజాయిని నింపి సిగరేట్‌తో పీల్చి మత్తుకు బానిస అవుతున్నారు. పిండిప్రోలు గ్రామంలో కొందరు యువతకు గంజాయికి విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని సుబ్లేడు, కాకరవాయి, మేడిదపల్లి, దమ్మాయిగూడెం, బీరోలు పలు గ్రామాల్లో యువత గంజాయికి బానిసవుతూ గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారని పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. గ్రామాల్లో గంజాయిని విక్రయించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోకపోతే యువత గంజాయికి బానిస అయ్యి గ్రామాల్లో వివిధ పనులు చేసుకోని వచ్చి ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను గంజాయి మత్తుతో ఇబ్బందులు గురిచేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.









# షర్మిలమ్మ ప్రజాప్రస్థానం పాదయాత్ర విజయోత్సవం

## ఘనంగా గొల్లపూడి వృద్ధాశ్రమంలో వేడుకలు

**వైరా, నవంబర్27, ప్రభాతవార్త:** వైరా మండల పరిధిలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో వైఎస్. షర్మిలమ్మ ప్రజాప్రస్థాన పాదయాత్ర 3500 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా వైరా మండల అధ్యక్షులు పివిఎం ప్రసాద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో నిర్వహించిన ఈ సంబరాలకు పార్టీ జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు, రాష్ట్ర యువజన సంఘం కోకన్వీనర్ ఓంకార్ కార్తీక్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు అంతేకాక జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంబాబునాయక్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు చింతల వాసు, జిల్లా యువజన అధ్యక్షులు రాఘవ, వైరా నియోజకవర్గ బూత్ కోఆర్డినేటర్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు హాజరై సంబరాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా 3500 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు మాట్లాడుతూ విజయోత్సవ పండుగ వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం ఈ కార్యక్రమానికి తాను హాజరుకావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓంకార్ కార్తీక్, మండల అధ్యక్షులు పివిఎం ప్రసాద్, ఉపాధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వాకదాని శ్రీనివాస్‌యాదవ్, వైరా మండల యువజన సంఘం నాయకులు షేక్ సైదా, బిసి సంఘం నాయకులు వల్లెపు రాము, వైరా పట్టణ నాయకులు నందిగామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ్ సంఘం వనసమారాధన

**వైరా, నవంబర్27, ప్రభాతవార్త:** స్థానిక గౌడ్ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ గౌడ్ సంఘం గురించి అనే సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు పాల్గొని ఆటలు పాటలు డ్యాన్స్‌లు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బాలబోయిన నరసరావు, శంకర్, ఉయ్యూరి రామకృష్ణ, పరస రవి, కోసూరి శ్రీను, చిన్నారులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులపై గృహహింస కేసు నమోదు

**కారేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త** భార్యలను వేదిస్తూ గృహహింసలకు పాల్పడుతున్న వేర్వేరు సంఘటనలకు సంబందించి ఆదివారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయ్యాయి. కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లికి చెందిన షేక్ షరియానా ఆమె భర్త షరీఫ్, బజ్యాతండాకు చెందిన బానోతు రత్నకుమారి భర్త నరసింహారావులు గత కొంతకాలం అధిక కట్నం కోసం చిత్ర హింసలకు గురిచేస్తున్నారని బాదితులు పిర్యాదు చేయగా షరీఫ్, నరసింహారావులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## యువసేవ సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**సత్తుపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:** మండలంలోని మారుమూల గ్రామాలలో నివశిస్తున్న వృద్ధులు, భిక్షాటన చేస్తున్న యాచకులకు యువసేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుత చలి తీవ్రంగా ఉన్న దృష్ట్యా యువసేవా సమితి వారు మావనతా ధృక్పధంతో ముందుకు వచ్చి వృద్ధులకు యాచకులకు దాదాపు 100 మందికి పైగా దుప్పట్లు పంపిణీ చేయడాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య యువసేవా సమితి సభ్యులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభినందించారు. నిరుపేదలైన యాచకులకు, వృద్ధుల కోసం ఇ టువంటి కార్యక్రమాన్ని యువత చేపట్టడం సమాజానికిఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ చాంద్‌పాషా, యువసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు, ఉపాధ్యక్షులు నితిన్, డైరెక్టర్ దుగ్గిరాల నరేష్ కుమార్ నాయుడు, ఈదుల్ ప్రిన్సి, షేక్ ఇమ్రాన్, మహ్మద్‌పాషా, నాగమురళీ, ఫణి, షేక్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును ప్రారంభించిన చైర్మన్ జైపాల్

**వైరా, నవంబర్27, ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో నూతన ఓటు నమోదు కార్యక్రమాన్ని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా తహశీల్దార్ అరుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఎంతో విలువైందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగి, ఆర్ఐ మెచ్చా వెంకటేశ్వరరావు, ఫణితి సైదులు, బిఎల్‌వోలు నండ్రు నాగరాజు, సైదులు, రవీందర్, ప్రసాద్‌రావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# రామాలయంలో రామాయణ సంక్షిప్త పుస్తకావిష్కరణ

భద్రాచలం ప్రభాతవార్త:

బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్, ఆట ఆధ్వర్యంలో టి.పార్థసారది, విశ్రాంతి విద్యాధికారి తూర్పు గోదావరి జిల్లా రచించిన రామాయణ సంక్షిప్త పుస్తకావిష్కరణ ఆదివారం ఆలయ ఈవో బి.శివాజీ, స్థలసాయి చేతుల మీదుగా చిత్రకూట మండపం ముందు ఆవిష్కరణ చేశారు. ఈ సభలో ఈవో శివాజీ మాట్లాడుతూ.. రామ కథ విన్నను, రాసాను మూర్తిభవించిన శ్రీరాముని దివ్య రూపం కనుల ముందు సాక్షకరిస్తుందని అన్నారు. ఆలయ స్థలసాయి మాట్లాడుతూ.. రామాయణ కథ ఉన్నదే రాసాను నేటి దేశ సాహిత్య బాల యువ విద్యార్థులకు ఎంతో విపక్తంగా ఉంటుందని ప్రతి విద్యార్థి ఖచ్చితంగా ఈ పుస్తకాన్ని చదివి రామాయణంలోని అంతర్గత శక్తులను గ్రహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఆట జాతీయ అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పుటలు కలిగిన



పుస్తకాలు చదివే ఓపిక నేటి యవతకు లేకపోవటం గమనించిన రచయిత సంక్షిప్త రామాయణాన్ని విద్యార్థులకు అందించటం చాలా శుభ పరిణామం అని కాబట్టి పాఠశాల స్థాయిలో, కళాశాల స్థాయిలో విద్యను అభ్యర్థిస్తున్న ప్రతి విద్యార్థి ఈ పుస్తకాన్ని చదివే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ టి.పార్థసారధిని ఆలయ ఈవో శివాజీ, ట్రస్ట్ చైర్మన్ బెక్కంటి శ్రీనివాసరావు, స్థల సాయి పాల్గొన్న సభ్యులందరూ ఘనంగా శాలువాతో సత్కరించారు జి.భూషణరావు, బచ్చు ప్రసాద్, ఏవి సీతారాం, వెంకట్‌రెడ్డి, సీత మహాలక్ష్మి, గంగాభవాని, నరసింహారెడ్డి, ఎం.చిన్నయ్య, ఎస్.ప్రకాష్, కేబిఎస్ ఉమాదేవి, రచయిత డాక్టర్ టి.పార్థసారది విద్యాధికారి గిరిజన సంక్షేమ శాఖ పశ్చిమ గోదావరి జిల్లా బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు దుమ్ముగూడెంలో నిర్వహించారు. రెండు రోజులూ ఈ కార్యక్రమంలో ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా కమిటీ నూతనంగా జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీలో బూర్గంపహాడ్ మండలం నుండి బత్తుల వెంకటేశ్వర్లు జిల్లా ఆఫీస్ బేరర్‌గా ఎన్నికయ్యారు. ఎస్‌కే.అబిధా, భయ్యా రాము జిల్లా కమిటికి ఎన్నికయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపహాడ్ మండల కమిటీ అభినందనలు తెలిపారు.

## సిపిఐ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

చర్ల ప్రభాతవార్త:



పాత చర్ల, అంబేద్కర్‌నరగ్ ప్రాంతాలకు చెందిన సిపిఎం ఇతర పార్టీలకు చెందిన 15 కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ సమక్షంలో చేరారు. చర్ల స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేరే వారిని సాధారణంగా ఆహ్వానించి వారికి సిపిఐ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ అనునిత్యం పేదల పక్షాన పేదల సమస్యల పరిష్కారం కోసం పేద సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పేదల అభివృద్ధి కోసం ప్రజా పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ పార్టీ పోరాటాలకు ఆకర్షితులై చేరిన వారిని అభినందించారు. పార్టీలో కట్టా రమణ, సిద్ధి నాగమణి, రేగళ్ల జయమ్మ, సిద్ది లక్ష్మి, కొడిపే జానకమ్మ, మీసాల నరసమ్మ, మీసాల సావిత్రి, సిద్ది అరుణ, కట్ట మంజుల, బట్ట శ్రీదేవి, చింతల రమణ, దాసరి లక్ష్మి, వేల్పుల సాగరిక, మీసాల సుభద్ర, కాటా స్వరూప చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సహాయ కార్యదర్శి కొంగుర్ రాము, కోటి ముత్యాలరావు, కోసం దుర్గాప్రసాద్, కట్ట అమ్మాజీ, కోసం తేజ, దారపునేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారానికి ఎంపికైన దుమ్ముగూడెం వాసి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని దిశా ఫౌండేషన్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పలువురు వ్యక్తుల్లో దుమ్ముగూడెం మండలం ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన డా.గడ్డం ఆదామ్ ఎంపికయ్యారు. ఈ నెల 29వ తేదీన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్.ఇంబ్రాదీ, చైర్మన్ తెలంగాణ స్టేట్ కౌన్సిలర్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, అల్లం నారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్, ప్రెఫెసర్ గంటా చక్రపాణి మాజీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామామైన ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన డా.గడ్డం ఆదాం గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపికవ్వడం పట్ల గడ్డం ఆదామ్‌ను పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీ కళావేదిక

భద్రాచలం ప్రభాతవార్త:

శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నేతృత్వంలో, జాతీయ అధ్యక్షురాలు చిట్టే లలిత ఆధ్వర్యంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 200 మందికి పైగా కవులు పాల్గొని, తమ కవితా గానాలతో సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక వారు నిరంతరం చేస్తున్న సాహితీ సేవలు అమోఘమని, భద్రాచలం ఏజెన్సీలో సాహితీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కట్టిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షరాలు చిట్టే లలిత, కళాశాల చైర్ పర్సన్ వరలక్ష్మి, కట్ల భాగ్యలక్ష్మి, రిషి తణుకు, నూకల అశోక్, లాయర్ తిరుమలరావు, మరింగంటి పద్మావతి, పోలీస్ ప్రసాద్, తాల్లూరి పంచాక్షరయ్య, చిగురుమల్ల శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరికలు

చర్ల ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమ పథకాలు అమలు జరిగాయని, ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్య సంక్షేమ పథకాల అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని, పార్టీ చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై చర్ల మండలం కుదునూరు గ్రామానికి చెందిన ముప్పై అయిదు కుటుంబాల వారు ఆదివారం కాంగ్రెస్ పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారందరికీ అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఎంపీపీ కోదండ రామయ్య, యూత్ నాయకుడు విజయ్‌కుమార్ నాయుడు, అలవాల బాలు, సుందరి, సురేష్, ఎంపిటీసీ మడకం పద్మ పాల్గొన్నారు.

# హక్కు పత్రాలు ఇవ్వకుంటే అడ్డుకుంటాం

**-వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రి ప్రసాద్**

**-దుమ్ముగూడెంలో ముసిగిన వ్యకాస మూడవ మహాసభ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 11.78లక్షల పోడు రైతుల ధరఖాస్తులకు హక్కుపత్రాలు ఇవ్వకుంటే గ్రామాల్లో ప్రజాప్రతినిధులను, అధికారులను అడ్డుకుంటామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రి ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యకాస జిల్లా మూడవ మహాసభ దుమ్ముగూడెం గ్రామంలో రెండవ రోజు ఆదివారం కొనసాగింది. ఈ మహాసభలో బొర్రి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పోడు రైతులకు హక్కుపత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుపత్రాలతో పాటు రైతులకు రైతు బంధు అమలు చేయాలని, బ్యాంకు ఋణాలు అందేలా చర్యలు చేపట్టాలని,




రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దుల భూముల సమస్యల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి పరిష్కార మార్గాన్ని చూపాలని సుప్రీం కోర్టులో పెండింగ్‌లో పిటిషన్‌ల పరిష్కారానికి ప్రభుత్వం అపీల్ వెళ్ళాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవస్తున్న పేదలందరికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు చెల్లించాలని, ప్రభుత్వం కట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పేదలకు పంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించి రోజు కూలీ రూ.600లు ప్రకటిస్తూ జీవో జారీ చేయాలని, కేరళలో వామపక్ష ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో పెట్టిన విధంగా ఉపాధి పనికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని బొర్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో ఆహ్వాన సంఘం అధ్యక్షులు యలమంచి రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రేపాకుల శ్రీనివాస్, బి.చిరంజీవి, నిమ్మల వెంకన్న, శెట్టి వినోద,ముదిగొండ రాంబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, యాసా రమేష్, వీర్ల రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కారం పుల్లయ్య, సరియం కోటేశ్వరరావు, సరియం రాజమ్మ, కొర్సా చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కావాలంటే షర్మిలమ్మ రావాలి

*బోనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం కావాలంటే షర్మిలమ్మ రావాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజవకర్గ కో ఆర్డినేటర్ రిటైర్డ్ సీఐ డా॥ మద్దెల ప్రసాదరావు ఆదివారం పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్దానం పాదయాత్ర నాటికి 3500కిలో మీర్లు పూర్తయిన సందర్భంగా మధిరలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడినడ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్నిస్దాపించడం కోసం వైఎస్ షర్మిల 2021 అక్టోబర్ 20న చేవేళ్ళ వద్ద ప్రారంభమైన షర్మిల ప్రజాప్రస్దానం 222 రోజులకు చేరుకున్నదన్నారు. ఇప్పటివరకు 75నియోజకవర్గాల్లో 3,500కిలో మీటరునత పూర్తయిందన్నారు. టీఆర్ఎస్ 8ఏళ్ళ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. టీఆర్ఎస్‌కి ప్రత్యామ్నాయంగా వైఎస్ షర్మిల వైఎస్ఆర్ తెలంగాన పార్టీని స్దాపించిన 18నెలల్లో ప్రజలపక్షాన అనేక పోరాటాలు చేయటం



జరిగిందన్నారు. తెలంగాణలో వైఎస్ షర్మిల చేపట్టిన ఉద్యమాలకు పాదయాత్రకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరౌతున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రతిపక్షాలు లేకపోవడంతో వైఎస్ షర్మిల ప్రజల పక్షాన పోరాటం చేసేందకు రాష్ట్రంలోవైఎస్ఆర్ తెలంగాన పార్టీని స్దాపించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం కావాలంటే షర్మిలమ్మ రావాలనే నినాదంతో షర్మిలమ్మ ఆదేశాల మేరకు ఇంటింటికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అనే కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గంలో ముమ్మరంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మదిర నియోజకవర్గంలో గ్రామ కమిటీలను బూత్ కమిటీలను ఏర్పాటు చేసునతన్నట్లు ఆయన వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో రైతులకు ఒకసారి రుణమాపీ చేశారని, పత్తి విత్తనాల ధరలను తగ్గించారని, ఫీజు రియంబర్స్‌మెంట్ 108, 104, ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణం అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వటం లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అంతే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, మైనార్టీలకు రిజర్వేషన్లు అందించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత టీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ భృతి లేదని, రుణమాపీ లేదని, ఇల్లు, ఇండ్ల స్ధలాలు ఇవ్వడం లేదని, ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కావాలంటే షర్మిలమ్మ రావాలని నినాదాన్ని గ్రామ గ్రామాన మారుమ్రోగే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఇంటింటికి వైఎస్ఆర్ తెలంగాన పార్గీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షుడు మస్తాన్‌పాషా, వైఎస్ఆర్ టీపీ మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ, మండల అద్యక్షులు ఐలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, వేమిరెడ్డి మల్లారెడ్డి, షేకె మౌలానా, వాకా వీరారెడ్డి, సామినేని రవి, నియోజకవర్గ ప్రతినిధి వర్రే, దాసు, నాగ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలపై అవగాహన

*బోనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో ఆదివారం రసీసీ కెమెరాలపై గ్రామ పంచాయితీ కార్యాలయం నందు బోనకల్ ఎస్సై తేజావత్ కవిత అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కవిత, సర్పంచ్‌లు మాట్లాడుతూ.... గ్రామంలో పరిసర ప్రాంతంలో దొంగల బెడద నివారించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటుకు వ్యాపారస్తులు, ప్రముఖులు సహకరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని, అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడతాయని, సీసీ కెమెరాల ఫుటేజ్ వల్ల దొంగలకు కోర్టులో నింధితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపారు. సున్నితమైన ప్రాంతాలలో నిఘా సీసీ కెమెరాలు ఎంతో కీలక పాత్ర వహిస్తాయని, వ్యక్తుల కదలికలను పరిశీలించడానికి ఏదైనా నేరం జరిగినప్పుడు నింధితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాలు నిర్విరామంగా నిరంతరాయంగా పనిచేస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని అంతే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కూడా ఉపకరిస్తాయన్నారు. ప్రజల పోలీసుల మధ్య సమన్వయంతోనే నేరాటు నియంత్రణ్ర సాధ్యపడుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు



ఏర్పాటుకు ్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా సైదానాయక్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మార్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్యా భద్రునాయక్, వార్డు మెంబర్ మరీదు, శ్రీను, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ వ్యాపారస్తులు, గ్రామ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూర్టీ గార్డుల సంఘం జిల్లా అధ్యక్షులుగా చాగర్ల లక్ష్మయ్య



*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన చాగర్ల లక్ష్మయ్య వ్యవసాయ మార్కెట్ కమిటి సెక్యూర్టీ గార్డుల సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రాము, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు తాడేపల్లి కిరణ్‌కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ సమక్షంలో నూతన కార్యవర్గంను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా లక్ష్మయ్య ఎన్నిక కావడం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, ఉద్యోగులు, సెక్యూర్టీ గార్డులు, రైతులు, రైతు ప్రతినిధులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పూర్వపు సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు, సామాజిక సేవా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.లక్ష్మయ్య సంఘంలో చురుకైన పాత్రను పోషిస్తూ క్రమక్రమంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.అధ్యక్షులుగా ఎన్నికైన లక్ష్మయ్యకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.కాగా సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లక్ష్మయ్య స్పష్టం చేశారు.

# ఎస్టీ మోర్చా ఐటీ సెల్ కన్వీనర్‌గా నాయక్

*బోనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త :*



హైదరాబాద్ నగరంలోని అన్నాజీగూడలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా శిక్షణ శిబిరాలు, రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు సమీర్‌ఓరమ్, రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సెన్‌నాయక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామవాసి మనందరి సుపరిచితులు యువనేత బీపీ నాయక్, తన చురుకుదనంతో రాష్ట్ర ఐటీ సెల్ కన్వినర్‌గా నియమింపబడ్డారు. జాతీయ అధ్యక్షులు సమీర్ ఓరం చేతుల మొదలుగా నియామక పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ అన్నకి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరీన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారు.

# గ్రూప్ ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ

*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొండాయిగూడెం సహకార సంఘం సభ్యులు గుగులోత్ కమల, గుగులోత్ వెంకట్రాం వీరి ఇరువురు మరణించటంతో వారి నామినిలైన గుగులోత్ హర్జీ, గుగులోత్ శాంతిలకు సంఘ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, సంఘ ఉపాధ్యక్షులు గుగులోతు సక్రులు గ్రూప్ ఇన్సూరెన్స్‌లో భాగంలో ఒక్కొక్కరికి రూ.50వేలు చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోసిఇవో దొడ్డా ముత్తయ్య,పాకవర్గ సభ్యులు,రైతులు,బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.




# అన్నప్రసన్న వేడుకకు హాజరైన లింగాల కమల్‌రాజు



*బోనకల్, నవంబర్ 27, ప్రభాతవార్త :*

బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో జరుగుతున్న కొల్లి రాంబాబు కుమారుని అన్నప్రాసన్న వేడుకకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఎస్సై దుందులూరి రాధబాబు కుమారుని అన్నప్రాసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిదులు టీఆర్ఎస్ పార్టీ, మండల రైతు కన్వీనర్ వై ప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ కొండా, వై మురళి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

# ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా వరప్రసాద్

*ఎర్రుపాలెం, నవంబర్ 27, ప్రభాతవార్త :*

మండల కేంద్రం ఎర్రుపాలెంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా మేకల వరప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలకు గ్రామ శాఖలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. వరప్రసాద్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఎమ్మార్పీఎస్ నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వరప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు బొర్ర బిక్షపతి మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు కొమ్ము శేఖర్, మధిర ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కూరపాటి ప్రభాకర్ మాదిగ, జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌ఎస్‌సీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*ఎర్రుపాలెం,నవంబర్ 27, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో 1965-66 హెచ్‌ఎస్‌సీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. అలనాటి తమ జ్ఞాపకాలను తలచుకొంటూ, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో 2010 నుంచి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం తరగతుల్లో అల్పాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సామినేని రామారావు, పింగళి లక్ష్మీనారాయణ, కేతేపల్లి చంద్రశేఖర్‌రావు, జమలపురపు తార, సరోజిని, నాగేశ్వరరావు, జి నారాయణరెడ్డి, చలపతిరావులు పాల్గొన్నారు.




## బీజేపీలో చేరికలు

చుంచుపల్లి, నవంబర్ 27 - ప్రభాతవార్త:



మండలంలోని రుద్రంపూర్ బీజేపీ గ్రామ కమిటీ సమావేశాన్ని మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం అందరూ పనిచేయాలని, పార్టీ విధి విధానాలను ప్రతీ గ్రామంలో విస్తరింపజేయాలని, సానుభూతి పరులను యువకులను పార్టీలో చేర్చుకోవాలని, బూత్ కమిటీలన్నీ బలోపేతం చేసుకొని రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయ పథంలో నడిచే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. భాస్కర్, సాయి, చందు, లక్ష్మీనారాయణ, రాములు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బడే రమేష్, రాజు, నాగేశ్వరరావు, స్వప్న, గుత్తులతరుణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల క్రీడా కార్యదర్శిగా స్టెల్లా నియామకం

ఎడ్యుకేషన్, నవంబర్ 27 - ప్రభాతవార్త:



జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శిగా టి.స్టెల్లాను ఏకగ్రీవ తీర్మానంతో డీఈవో సోమశేఖరశర్మ నియామకం చేశారు., గత మూడేళ్లుగా కరోనా కారణంగా పాఠశాలలో క్రీడల నిర్వహణ పూర్తిగా నిషేదం చేయడం వల్ల విద్యార్థిని, విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ దేవసేన తక్షణమే ప్రతీ జిల్లాల్లో క్రీడా కార్యదర్శి నియామకం చేపట్టాలని ఆదేశించడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలి

జూలూరుపాడు, నవంబర్ 27 - ప్రభాతవార్త:

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందారని చంద్ర నరేంద్రకుమార్ విమర్శించారు. ఆదివారం జూలూరుపాడులో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లంకి మధు అధ్యక్షతన జరగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద ప్రజల సమస్యల కోసం సీపీఐ ప్రరజల పక్షాన ఉండి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అధికారంలో రాకముందు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని దేశ సంపదను కార్పోరేట్ శక్తుల చేతిలో కట్టబెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను వారికి అప్పగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇంటి స్థలం ఉన్న వారికి ఆరు లక్షల రూపాయలను మంజూరు చేయాలని కోరారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఇంతా స్వరాజరావు, గార్లపాటి వీరభద్రం, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వల్లమల సామేలు, తూము కోటయ్య, రోశయ్య, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, బడుగు వీరస్వామిలు పాల్గొన్నారు.



## ప్రతీ జిల్లాలో గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్‌కమిటీలో భాగస్వాములు చేయాలి

**- తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక**

**- రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతినాయక్**

చుంచుపల్లి, నవంబర్ 27 - ప్రభాతవార్త:





ప్రతీ జిల్లాలో గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వాములు చేయాలని తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి నాయక్ అన్నారు. మండలంలోని హౌసింగ్‌బోర్డు వద్ద జరిగిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బానోత్ వీరు నాయక్‌ను ఎన్నుకున్నారు. గిరిజన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు. జిల్లాలో నూతన కమటీని ఎన్నుకోవడం శుభ పరిణామం అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ జిల్లాల్లో గిరిజన జర్నరలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ లేని గిరిజన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రతీ గిరిజన జర్నలిస్టులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తుందని అన్నారు. రాబోయే కాలంలో గిరిజన జర్నలిస్టు అసోసియేషన్ అన్ని సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు. నూతన జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా తెలంగాణ ట్రైబల్ జర్నలిస్టు వర్కింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా అజ్మీరా వెంకన్న, జిల్లా అధ్యక్షులుగా బానోత్ వీరు, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌బాబు, కోశాధికారి శంకర్, ఉపాధ్యక్షులుగా రాము, జి.వీరరనర్స, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బానోత్ రాందాస్, ఆర్గనైజేషన్ కార్యదర్శి ఎల్.రమేష్, సహాయ కార్యదర్శిగా గుగులోత్ రాజేష్, హరికృష్ణ, ఈసీ సభ్యులుగా ధరావత్ లక్ష్మణ్ నాయక్, దస్రు, బలరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రవి నాయక్, చందు



నాయక్, వెంకన్న, శ్రీనివాస్ జాదవ్, కిషన్ రాథోడ్, జబ్బర్, వినోద్ నాయక్, టీఎస్ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## గ్యార్మీ షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న రజాక్

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:



రామవరంలోని 9వ వార్డులో గ్యార్మీ షరీఫ్ కార్యక్రమం తొమ్మిదో వార్డు ప్రజలు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా గ్యార్మీ షరీప్‌లో పాల్గొన్న పెద్దలకు, ప్రజానీకానికి, కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరికీ మంచి జరగాలని మంచి ఆరోగ్యంతో పాటు వారు ఏదైతే కోరికలు కోరుకున్నారో అవి నెరవేరాలని, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని కోరడమైందన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్, గౌస్, మోరె భాస్కర్, జమలయ్య, ఖాజా, జానీ, రహీం, శ్రీనివాస్, చిన్ని, రాజశేఖర్, రంజిత్, అక్బర్, రమేష్, సూరి, నరేష్, అబ్బాస్, సలీం, సందీప్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల సమావేశం

పాల్వంచ, నవంబర్ 27 - ప్రభాతవార్త:

మండలంలోని పాండురంగాపురం గ్రామంలోని రైతువేదికలో పామాయిల్ రైతులు సమావేశం నిర్వహించారు. ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతల సమస్యలు విన్నారు. ప్రధానంగా ధరణిలో భూములు నమోదు కాకపోవడం వల్ల కాస్తు కాలం అనుభవదారు కాలం లేకపోవడంతో ఆయిల్ రైతులు నష్టపోతున్నారని, పాఆయిల్ మొక్కలు, డ్రిప్ సబ్సిడీలో ఇవ్వడం లేదని ఆవేదనతో రైతులు విన్నవించుకునర్నారు. అదే విధంగా పామాయిల్ మొక్కలు రూ.250 పెట్టి కొనలేకపోతున్నామని, మొక్కల ధరలు తగ్గించాలని రైతులు కోరారు. ఈ సమావేశంలో అధికారులు, ఆయిల్‌ఫామ్ రైతులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ నూతన యూనియన్ ఏర్పాటు

పాల్వంచ, నవంబర్ 27 - ప్రభాతవార్త:

పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బందితో నూతన యూనియన్‌ను ఏర్పాటు చేశారు. యూనియన్ వర్కింగ్ ఏర్పాటుపై చర్చ జరిగి దానిలో ఏకగ్రీవ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొందిల రాంబాబు, ఉపాధ్యక్షులు పవన్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జాయింట్ కార్యదర్శిగా కిరణ్, ట్రెజరర్‌గా చావా రవికుమార్, రమేష్, గణేష్, జానయ్య, శ్రీదేవి, లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతీ నెల రెండవ ఆదివారం నాడు మీటింగ్ ఏర్పాటు చేసుకొని ప్రతీ సభ్యుడు రూ.200 కమిటీకి అందజేయాలని తీర్మానించారు. ఈ కమిటీ కాలపరమితి రెండేళ్లు మాత్రమే ఉంటుందని కమిటీ సభ్యులందరూ చెప్పుకోవడం జరిగింది.

## నేడు ప్రజావాణి

కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరుకావాలని డీఆర్‌వో అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు.

## దయాకర్‌కి కృతజ్ఞతలు తెలిపిన సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్

సారపాక, ప్రభాతవార్త ::



గిరిజన రిజర్వేషన్ సాధనకై సేవాలాల్ సేన అత్యంతన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోరాటంలో భాగంగా మేమెంతమందో - మాకంత వాట అనే నినాదంతో 10 శాతం గిరిజన రిజర్వేషన్ సాధనకై సేవాలాల్ సేన చేపట్టిన ఉద్యమంలో గిరిజన పోరు గర్జన 10 శాతం రిజర్వేషన్ ఏకైక ఎజెండాలో భాగంగా మద్దతు తెలిపిన రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలపడంలో భాగంగా ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మరియు టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి డా.అద్దంకి దయాకర్‌ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ కలిసారు. నాయక్, సేవాలాల్ సేన కార్యనిర్వహణ అధ్యక్షులు రఘురాంరాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడిత్య రేఖ్యనాయక్, పరశురాంనాయక్, పాల్గొన్నారు.

# నేటి నుంచి సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్

**- వసతి సౌకర్యాలను**

**పరిశీలించిన ఐటీడీఏ పీవో**



*పాల్వంచ, నవంబర్ 27 - ప్రభాతవార్త:* సోమవారం నుంచి ప్రారంభమయ్యే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ కిన్నెరసాని క్రీడా పాఠశాలలో ప్రారంభమవుతున్నందున క్రీడలకు సంబంధించి అన్ని రకాల వసతి సౌకర్యాలు పూర్తి చేయడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు అన్నారు. ఆదివారం ఉదయం కిన్నెరసానిలోని క్రీడా మైదానం, విద్యార్థిని, విద్యార్థులకు వారి వెంట వచ్చే కోచ్ పీడీ, పీఈటీలకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. స్టేట్ లెవల్‌లో ఈ క్రీడలు జరుగుతున్నందున మొత్తం ఏడు సొసైటీల నుంచి 3 వేల మంది విద్యార్థులతో పాటు సంబంధిత అధికారులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు., మొత్తం 13 అంశాల్లో క్రీడలు జరుగుతాయని, రిఫరీలు 148 మంది పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీవో ఇంచార్జి గురుకులం డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, క్రీడల అధికారి వీరు నాయక్, ఏసీఎంవో రమణయ్య, ఆదిలాబాద్ క్రీడల అధికారి పార్ధసారధి, ఏటీడీవోలు చంద్రమోహన్, రూపాదేవి, హెచ్ఎం చందు తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోపాలరావు

*జూలూరుపాడు, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరుపాడుకు చెందిన ఏదులాపురం గోపాలరావు ఎన్నికయ్యారు. సూర్యాపేటలో జరిగిన సంఘం రెండవ రాష్ట్ర మహాసభ ప్రతినిధులు నూతన కార్యవర్గాన్ని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, కమిటీ సభ్యులుగా కూరాకుల నరసింహారావును ఎన్నుకున్నట్లు గోపాలరావు తెలిపారు. కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన లక్ష బైక్‌లు హామీని అమలు చేఉయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న క్లైంలను వెంటనే విడుదల చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో సంక్షేమ పథకాలు మెరుగుపర్చాలని, ప్రమాదశాత్తు మరణిస్తే రూ.10 లక్షలకు, సాధారణ మరణానికి రూ.5 లక్షలు పెంచాలని, మ్యారేజ్ , కాన్పులకు రూ.లక్ష వరకు పెంచాలని, హాస్పటలైజేషన్‌కు రోజుకు రూ.వెయ్యి ఇవ్వాలన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో ఆదివారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీనియర్ రెజ్లింగ్ జట్టును ఎంపిక చేసేందుకు ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పుటటీల్లో జిల్లా పలు ప్రాంతాలనుంచి సుమారు 25 మంది క్రీడాకారులు పాల్గొనగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి వివిధ స్థాయిలలో గెలుపొంది పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశ్రుహుస్సేన్ తెలిపారు.

## గ్యార్మీషరిఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



రామవరం పట్టణంలోని 9వ వార్డు నాగయ్యగడ్డలో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కోలాపురి ధర్మరాజు, గౌస్, మజీద్, ఖాజా, దొమ్మేటి నాగేశ్వరరావు, పితాని సత్యనారాయణ, రాజేందర్, కొయ్యడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాలను రద్దు చేయడాన్ని ఖండిస్తున్నాం

*కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2006 నుంచి అమలవుతున్న ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా పేద మైనార్టీ విద్యార్థులకు ప్రతీ ఏటా 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించి విద్యార్థుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా లక్షలాది మంది విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించాలి: కామేష్

*కొత్తగూడెం, నవంబర్ 27 - ప్రభాతవార్త:* గత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను రక్షణ లేకుండా పోయిందని, యథేచ్చగా కబ్జాకు గురవుతున్న పట్టించుకునే నాధుడే లేడని, పైగా కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు అక్రమార్కులకు వంత పాడుతూ అడ్డదారిలో సొమ్ము చేసుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి 28వ వార్డులోని రామాటాకీస్ గేట్ ఎదురుగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ అక్రమ నిర్మాణం వైపు చూడొద్దని, ఆ ప్రజా ప్రతినిధి అధికారులకు హుకుం జారీ చేసినట్లు సదరు వ్యక్తులు బహిరంగంగానే చెప్తుండటం చూస్తుంటే ఈ అనుమానాలకు బలం చేకూరుతుందని ఆరోపించారు. దీన్నిబట్టి నియోజకవర్గంలో పరిపాలన ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవాలని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరారు. మాలోత్ వీరు నాయక్, నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, కటుకూరి శేషయ్య, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోపాలరావు

**- సహాయ కార్యదర్శిగా కందగట్ల సురేందర్**

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త:* సూర్యాపేటలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం జిల్లాకు చెందని ఏదులాపురం గోపాలరావు, సహాయ కార్యదర్శిగా కందగట్ల సురేందర్‌లు ఎన్నికయ్యారు. సూర్యాపేటలో జరిగిన సంఘం రెండవ రాష్ట్ర మహాసభ వీరితో పాటు కమిటీ సభ్యులుగా వీరమాళ్ల మల్లయ్య, కూరాకుల నర్సింహారావు, మల్లికంటి రాములను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ బోర్డులో నిధులు మూలుగుతున్నప్పటికి కార్మికులకు అందజేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు., రాష్ట్రంలో 40 లక్షలకు పైచిలుకు కార్మికులు నిర్మాణరంగంలో పనిచేస్తుంటే సుమారు పది లక్షల మంది మాత్రమే బోర్డులో నమోదయ్యారని, వారికి కూడా అంతంతమాత్రంగానే, నిధులు అందుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అడ్డాల మీద సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఎండకి, ఎండి, వానకు తడిచి, అనారోగ్యాల పాలవుతున్నారని, వీరిపట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను వలకపోస్తుందని విమర్శించారు.




## అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రసాదం పంపిణీ చేసిన ఆర్‌టీఏ సతీష్

*పాల్వంచ, నవంబర్ 27 - ప్రభాతవార్త:* పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆర్‌టీఏ ఏజెంట్ అక్కినేని సతీస్ ఆధ్వర్యంలో ఆదివారం సాములకు, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు., పంపిణీ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. దేవాలయం పూజారి బృందావనం నరసింహామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సతీస్‌కు మెమోంటో అందించారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ లెజెడ్స్ వాటర్ పిల్లర్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:



మణుగూరు లయన్స్ క్లబ్ ఆప్ లెజెడ్స్ అధ్యక్షులు దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం డిస్ట్రిక్ గవర్నర్ లయన్ తీగల మోహన్‌రావు పీడీసీలు గోవిందరాజు, రామాంజనేయులు చేతుల మీదుగా అంగన్‌వాడీ స్కూళ్లకు 50 వాటర్ పిల్లర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటా రమేష్ బాబు, కుడ్తిపూడి వెంటేశ్వరరావు, నాదేండ్ల ముత్యాల రావు, దుస్సా సమ్మయ్య, గాజుల రమేష్‌కుమార్, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సండే సందడి ఆదివాసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం

### ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:



మణుగూరు మండల సాంబాయిగూడెం గ్రామంలోని పేరంటాళ్ల చెరువు వద్ద ఆదివాసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఆయన సతీమణి సుధారాణిలు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ప్రతి సంవత్సరం వనభోజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని అన్నారు. అందరితో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగా కాంతారావు దంపతులను శాలువా, పూలమాలతో ఆదివాసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. పెద్ద ఎత్తున ఆదివాసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

కరకగూడెం,ప్రభాతవార్త:

మణుగూరు పట్టణంకు చెందిన నవీన్‌బాబు ఆద్వర్యంలో స్వాతి ఆసుపత్రి సౌజన్యంతో కరకగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ఎంపీపీ రేగా కాళిక, సర్పంచ్ ఊకే రామనాథం ముఖ్యఅతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ వైద్య శిబిరంలో 154 మందిని పరిక్షించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు డా. యస్ తేజ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్వాతి ఆసుపత్రి వ్యవస్థాపకులు నవీన్‌బాబు మాట్లాడుతూ నిరుపేదలకు అతితక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు..



## బీటీపీఎస్ కోల్ లారీల వేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుంచి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు కోల్ ట్రాన్స్ పోర్టు చేసే లారీల వేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నేనుసైతం సోషల్ రెస్పాన్స్ బిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు భూక్యా తారాప్రసాద్ ఆదివారం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి రోజు కోల్ ట్రాన్స్‌పోర్టు చేసే లారీలకు స్పీడ్ మీటర్ పెట్టి 25 కిలోమీటర్ల వేగానికి పరిమితం చేయాలని, ప్రతి రోజు మూడు షిప్టుల్లో బ్రీత్ అనలైజర్‌తో టెస్టింగ్ నిర్వహించాలని, మద్యం సేవించి నడుపుతున్న లారీలను సీజ్ చేయాలని, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీఈకి అందజేసినట్లు ఆయన తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్న తక్షణమే బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయించి మద్యం సేవించి లారీలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. లారీలు సీజ్ చేయడంతోపాటు ప్రతి రోజు క్రమం తప్పకుండా బ్రీత్‌అనలైజర్ టెస్టులు నిర్వహించాలని సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు. తక్షణమే స్పందించి కార్యరూపంలోకి దిగి సమస్య పరిష్కారం చూపినందుకు సీఈకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సారపాక యువజన కమిటీ ఎన్నిక

సారపాక ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం ఆదివారం సారపాక టౌన్‌లో గల ఒడియా క్యాంప్, విజయనగరం ఎస్సీ కాలనీ, విజయనగరం, తండా, పాత సారపాకలో యువజన కమిటీలు బీఆర్ఎస్ పార్టీ సారపాక టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు సోము లక్ష్మీ చైత్మన్య రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల యూత్ ఇంచార్జ్ హార్షనాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ పాల్గొని యువతకు పలు సూచనలు సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపిక నియోజకవ్గరం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, జనరల్ సెక్రెటరి ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జయచంద్ర, ఖాదర్, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలశ్రీహరి, జనరల్ సెక్రెటరీ తిరుపతి, ఏసుబు, సారపాక టౌన్ యూత్ జనరల్ సెక్రెటరీ భూక్య చిరంజీవి, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ శ్రీను, అరుణ్ ప్రసాద్, కౌలూరి వీరయ్య, పంగి సురేష్, మిల్లర్ సురేష్, ఈశ్వర్, మూడ్ మణి, భూక్య కృష్ణ, దారా నరసింహారావు, రంజిత్, దాసు, కార్తీక్, ఆయా కాలనీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నం నాగరాజు లేని లోటు పార్టీకి తీరనిది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చెన్నం నాగరాజు సంస్మరణ సభ దుమ్ముగూడెం చిన్నబండిరేవు గ్రామంలో ఆదివారం జరిగింది. ఇటీవల బూర్గంపహాడ్ మండలంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో చెన్నం నాగరాజు మృతిచెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. నాగరాజు సంస్మరణ సభ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఈసీ మెంబర్ కేసుపాక కృష్ణ, జిల్లా కార్యదర్శి విస్సంపల్లి నర్సింహారావు, తడికల శివకుమార్, ములుగు అసెంబ్లీ ఇంచార్జ్ వేంపల్లి వీరస్వాములు చిన్నబండిరేవు గ్రామంలో నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలం డివిజన్‌లో బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నాయకులు నాగరాజు అని కొనియాడారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని, ప్రతి కార్యకర్త నాగరాజు ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచటం పట్టణ అధ్యక్షులు గడ్డంసుధాకర్, చర్ల మండల కార్యదర్శి కూరపాటి వీరాజు, కంచెర్ల సింహాద్రి, సరియం భీం, కనుకు సాగర్, కొప్పుల నారాయణ, ధనగంవంశీ, మిర్యాల వెంకటేష్, శివాజీ, కొప్పుల రాంబాబు, గణేష్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీపీయం పార్టీలో పలువురు చేరిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహసభల్లో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ సమక్షంలో ఆదివారం సీపీయం పార్టీలో చేరారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బోరా నూకారెడ్డి, తాళ్ళపూడి నాగేశ్వరరావు, చర్లపల్లి సాయిబాబు, అల్లాడి మంగరాజు, జంగం రాజేష్, మామిడి గణేష్‌లకు సీపీయం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీయం పార్టీ చేస్తున్న ఉద్యమాలు, పోరాటాలకు ఆసక్తులై సీపీయం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ .. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండదండగా ఉంటుందని రానున్న కాలంలో దుమ్ముగూడెం మండల ప్రజల అభివృద్ధి కోసం మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, యలమంచి శ్రీనుబాబు, స్థానిక సర్పంచ్ మడిరాజేష్, బర్రి నర్సింహారావు, బైరెడ్డి సతీష్, ఎస్కే హుస్సేన్‌అహ్మద్, సారేపల్లి శ్రీనాధరావు, గణేష్‌రెడ్డి, అల్లాడి రామకృష్ణ, మొసలి రాంబాబు, దల్లి వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల వారు అతిథులుగా ఉంటేనే

**సంతోషకరమైన వనభోజనాలు**

**సమైక్య రజక సంఘానికి అభినందనలు**

**బీసీ జేఏసీ చైర్మన్ పాల్వంచ రామారావు**

*స్థంబాద్రి, నవంబర్ 27, ప్రభాతవార్త :*

ఖమ్మం సమైక్య రజకసంఘం ఆద్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి అతిధిగా హాజరైన పాల్వంచ రామారావు మాట్లాడుతూ... కులవ్యవస్థను నిర్మూలించాలని నీతివాక్యాలు చెప్పే రాజకీయ నాయకులే కుల సంఘాలను ప్రోత్సహిస్తూ కులాల మధ్య కుంపట్లు రాజేస్తున్నారని, అలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమైఖ్య రజక సంఘం వారు వనబోజనాలకు అన్ని కులాల వారిని అన్ని పార్టీల వారిని అతిధులుగా ఆహ్వానించటం శుభపరిణామమన్నారు. ప్రస్తుతం బీసీ కులాల వారికి ప్రభుత్వం నుండి ఏలాంటి సంక్షేమ



కార్యక్రమాలు గాని సహాయ సహకారాలు గాని లేవని రాజకీయాలలో కూడా సరియైన ప్రాతినిధ్యం లేదన్నారు. ఏ రాజకీయ పార్టీలలో బీసీలున్నా రాజకీయంగా ఎదుగుతూ బీసీల సమస్యల పట్ల పోరాటాలు చేయాలన్నారు. అనేక సమస్యల సుడిగుండంలో బీసీలున్నారని సమైక్య రజకసంఘం వారు రజకుల సమస్యల పట్ల పోరాటం చేస్తూనే బీసీ కులాల ఐక్యతకు కృషి చేస్తూ బహుజన రాజ్యాధికారం కోసం పాటుపడాలన్నారు. రజకులంతా కలిసి సమైక్య రజక సంఘంగా ఏర్పాడి అన్ని కులాల వారిని అన్ని పార్టీల వారిని అతిథులుగా ఆహ్వానించి సమాజంలో అందరూ సమానమే, అందరికి సమానమైన గౌరవం దక్కాలనే కొతనత వరవడిని సృష్టించటం శుభపరిణామం అన్నారు. ఇంత మంచి ఆలోచన చేసిన సమైక్య రజక సంఘం ముఖ్యులు జక్కుల లక్ష్మయ్య, రేగళ్ళ సీతారాములు, జక్కుల వెంకటరమణ, తమ్మారపు బ్రహ్మయ్య, కణతాల నర్సింహారావు, తుఫాకుల వెలగొండ స్వామి, నీలగిరి శ్రీనివాసరావు, బాసటి హన్మంతరావు, గరుడేపల్లి సత్యనారాయణ, మాచర్ల వెంకటేశ్వర్లు, సట్టు మంగా, కొత్తపల్లి పుష్ప, చింతల రేణుకతో పాటుగా కృషి చేసిన వారందరిని అభినందించారు.




## ప్రశాంతి హాస్పిటల్, మాతృభూమి సేవ సమితి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

*వైద్య విభాగం, నవంబర్ 27, ప్రభాతవార్త :*



ప్రశాంతి హాస్పిటల్, మాతృభూమి సేవ సమితి ఆధ్వర్యంలో మత్కెపల్లి, నామవరం గ్రామ పరిధిలో ఉచిత మెడికల్ క్యాంప్ ఆదివారం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో సుమారు 200మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రశాంతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥కేశోజు భారత్‌బాబు తెలిపారు. ఈ క్యాంప్‌లో ప్రముఖ రుమటాల జీస్ట్ అండ్ ఆర్థోపెడిక్ డా॥ రాజ్‌కుమార్, చింతపల్లి, జనరల్ మెడిసిన్ వైద్యులు వైద్యుల డా॥ సింగ్ధ పాల్గొన్నారు. ప్రశాంతి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ రాము, హాస్పటల్ సిబ్బంది, మాతృభూమి సేవ సమితి అధ్యక్షుడు రామకృష్ణ, పాల్గొన్నారు.




## అబ్బురపరిచిన శీలం సిద్దారెడ్డి పూర్వ విద్యార్థుల దశాబ్ది వేడుకలు

*ఖమ్మం కల్చరల్, నవంబర్ 27, ప్రభాతవార్త :*




శీలం సిద్దారెడ్డి కళాశాల పూర్వ విద్యార్థుల దశాబ్ది వేడుకల సమ్మేళనం అబ్బుర పరిచింది. ఖమ్మం పార్క్ కన్వెన్షన్‌లో వైభవంగా (1980-90) నాటి విద్యార్ధి సమ్మేళనం అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను కళాశాల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలను స్నేహితులతో కలిసి పంచుకున్న అనుభవాలను జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ ముదిరెడ్డి నిరంజన్ అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ లెక్చరర్లు కెవీ కామేశ్వరరావు, బిలాల్ అహ్మద్, మంజువాణి, లక్ష్మీనారాయణ, చరిత విభాగ అధిపతి జి చంద్రారెడ్డి, పీఈటీ మూర్తి తదితరులకు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. దివంగత అధ్యాపకులు జంధ్యాల చలపతి సతీమణి శైలజ, హరిహర ప్రసాద్ సతీమణి ప్రభావతి తదితరులు సత్కారం పొందారు. కమిటీ కన్వీనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... సిద్దారెడ్డి కళాశాల పున: ప్రారంభానికి కృషి చేయాలని, ఎనాటికైనా పూర్వ వైభవం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు తమను ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. వారు వెలిగించిన విజ్ఞాన జ్యోతులుగా తాము తీర్చిదిద్దారని కొనియాడారు. వారు వెలిగించిన విజ్ఞాన జ్యోతులుగా ఆమె సామాజిక చైతన్యానికి బాధ్యతను నెరవేరుస్తామని, పర్యావరణ పరిరక్షణ, బాలికల విద్యావికాసానికి తమ వంతు సహకారం అందిస్తామని నిరంజన్‌రెడ్డి చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, జనచేతన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కళాశాల రాజనీతి శాస్త్ర విభాగ అధిపతిగా పనిచేసిన బిలాలన అహ్మద్ స్ఫూర్తి దాయక ప్రసంగమిచ్చారు. అర్దశాస్త్ర విభాగ అధిపతి కెవీ కామేశ్వరరావు, ఆంగ్ల విభాగం అధిపతి పి కామరాజు పంతులు, తెలుగు విభాగం అధిపతిగా పనిచేసిన లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎండి ఖమర్, తాళ్ళూరి వేణు, అన్నబత్తుల ప్రదీఫ్, వల్లూరిపల్లి లక్ష్మీనారాయణ, పద్మనాభుల వెంకన్న, రెజొనెన్స్ విద్యాసంస్థల అధిపతి కొండా శ్రీధర్‌రావు, అచ్చుత్‌రావు, తోఫిక్, భాస్కర్, కాజీపేట ఏసీపీ పద్మనాభుల వెంకటశ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పీవీ శ్రీనివాస్, ప్రొ టి దయాకర్‌రావు పాల్గొన్నారు.



## అమరుల త్యాగాలను ఎత్తిపెడుతూ ఉద్యమ ఆకాంక్షలను సాగిద్దాం

**ప్రజా కళాకారుని విమలక్క**

*ఖమ్మం ,నవంబర్ 27, ప్రభాతవార్త :*

అమరుల త్యాగాలను ఎత్తిపెడుతూ ఉద్యమ ఆకాంక్షలను సాధించాలని, కార్పోరేట్ చేతిలో బందీ అయిన రాజకీయాలను ప్రజల పరం చేసేవరకు చైతన్యాన్ని పూరించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య ఆదివారం పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా 8వ మహాసభలు ఖమ్మం నగరంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో దురూసోజు రమేష్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అద్యక్షుడు అంబటి నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని వర్తమాన రాజకీయాలు ప్రజలు అనే అంశంపై మాట్లాడారు. అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ప్రజా నాయకురాలు విమలక్క మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిసునతన్న విధానాల పలితంగా ప్రజలకు అడుగడుగునా తీరిన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షులుగా దురూసోజు రమేష్, ఉపాధ్యక్షులుగా చావా రమేష్, గొడ్డుగొర్ల నరేందర్, అన్నం చిరంజీవి, ప్రదాన కార్యదర్శిగా మహ్మద్ అజీజ్‌పాష, కార్యద ర్శులుగా ధరవత్ ప్రసాద్, జి బాలకృష్ణ, కోశాధికారిగా గంధం రఘు కుమార్, కార్యవర్గ సభ్యులుగా అల్లిక నర్సయ్య, ఎస్‌కె నాగుల్‌మీరా, పి సతీష్‌కుమార్, టి రామాచారి, బొడ్డు ఉపేందర్, భూక్యా ఉపేంద్రలను ఎంనుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగు స్వర్ణ భాస్కర్, డా॥ కెవి కృష్ణారావు, బానోతు భద్రునాయక్, బెజ్జంకి ప్రభాకర్‌చారి పాల్గొన్నారు.

# ఘనంగా రజకుల వనభోజనాలు, ఆత్మీయ సమ్మేళనం

**సమాజంలో ఐకమత్యంగా ఉంటేనే**

**తగిన గుర్తింపు, గౌవరం**

**మాజీ మంత్రి ఎమ్మెల్సా**

**బసవరాజు సారయ్య**

**ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు**

**ఘన సన్మానం**

*ఖమ్మం, నవంబర్ 27, ప్రభాతవార్త :*

గొల్లగూడెం చెరుకూరి మామిడి తోటలో ఆదివారం రజకుల వనమహోత్సవం ఆత్మీయ సమ్మేలనంను ఘంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ప్రస్తుత శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏ వర్గమైన సమాజంలో



ఐకమత్యంగా ఉంటేనే తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. కలసికట్టుగా ఉంటే సమస్యలు పరిష్కరించుకోవచ్చున్నారు. రజకులు రాజకీయంగా, ఆర్దికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రజక కుటుంబాలలోని పిల్లను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను సమైక్య రజక సంఘం ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. దాతలను, వనభోజన నిర్వహణ కమిటీ నాయకులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ వనమహోత్సవంలో 10వేల మంది రజకులు పాల్గొన్నారు. తొలుత మడెలెయ్యస్వామి, చిట్యాల ఐలమ్మ, చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సూడా చైర్మన్ బచ్చు విజయకుమార్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ కౌన్సిలర్, జక్కుల లక్ష్మయ్య, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుఫాకుల ఎలగొండ స్వామి, కార్పొరేటర్ కమర్ధపు మురళి, రేగళ్ళ సీతారాములు, కొండలు, జక్కుల వెంకటరమణ, కణతాల నర్సింహారావు, మాచర్ల వెంకటేశ్వర్లు, ఏల్లేష్,, కుమారస్వామి, తెనాలి వీరబాబు, పతంగి రవి, చట్టు మంగ, గోలి రామారావు, కొలిపాక వెంకట్, వట్టికోట దర్గయ్య, సట్ట సత్యనారయణ, గొట్టేపర్తి శ్రీనివాసరావు, కొండపల్లి రాంబాబు, మునుగంట శివ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయికి ఎంపికైనా ఎక్స్‌లెంట్ సైన్స్ నమూనా

**-భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది**

**-జిల్లా విద్యాశాఖాధికారి,సోమశేఖర శర్మ,మాధవరావు,డిఎస్‌వో చలపతి**




*మణుగూరు రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ మేథమెటిక్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిషన్ 2022 పోటీలు నిర్వహించారు. ఈ నమూనా పోటీలలో మణుగూరు ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎండి. రెయాన్ నఫీజ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ ఇన్నోవేషన్ అనే నమూనాను ప్రదర్శించగా జూనియర్స్ కేటగిరిలో మొదటి బహుమతిని గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్ తెలిపారు. ప్రాజెక్టులను తయారు చేయడంలో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుందని..విద్యార్థి దశ నుండే పరిశోధనలపై దృష్టి సారిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని ఎక్స్‌లెంట్ షరీఫ్ అన్నారు. అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న రితీఫ్ అనే విద్యార్థికి క్విజ్ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ముఖ్య అతిధులుగా జిల్లా విద్యాశాఖాధికారి, సోమశేఖర శర్మ, మాధవరావు, డిఎస్‌వో చలపతిలు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి. ఖాదర్,డైరెక్టర్ యాకూబ్ షరీఫ్,గైడ్ టీచర్స్ సురేష్,సుజాత,లెనిన్ విజేతలను అభినందించారు.

## బొగ్గు లారీల వేగాన్ని నియంత్రించి..ప్రజలను రోడ్డు ప్రమాదాల నుండి కాపాడండి

**-నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ వ్యవస్థాపక అధ్యక్షులు తారా ప్రసాద్**

*మణుగూరు రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి సంస్థ నుంచి బిటిపిఎస్‌కు బొగ్గు రవాణా చేస్తున్న బొగ్గు లారీల వేగాన్ని నియంత్రించి ప్రజల,వాహనదారుల ప్రాణాలను కాపాడాలని నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తారా ప్రసాద్ ఆదివారం బిటిపిఎస్ సిఈ బిచ్చన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తారా ప్రసాద్ మాట్లాడుతూ.. లారీ డ్రైవర్లు బొగ్గును రోజుకు ఎక్కువ ట్రిప్పులు వేయాలనే అత్యాశతో మితిమీరిన వేగంగా లారీలను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మద్యం సేవించి లారీలను నడుపుతున్న లారీలను అదుపులోకి తీసుకొని సీజ్ చేయాలన్నారు. ప్రతి డ్రైవర్‌కు బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లను క్రమం తప్పకుండా చేయాలని కోరారు. వెంటనే స్పందించిన బిటిపిఎస్ సిఈ బిచ్చన్న బిటిపిఎస్ ప్రధాన రహదారిపై బొగ్గులారీలను నిలుపుదల చేసి లారీ డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లను తమ సిబ్బందితో నిర్వహించారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



పినపాక నియోజక వర్గానికి రూ.100 నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరకగూడెం మండల టీఆర్ఎస్‌పార్టీ ఆద్వర్యంలో ఎంపీపీ రేగా కాళిక,పార్టీమండల అధ్యక్షులు రావుల సోమయ్య శనివారం సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక అభివృద్ధికోసం నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు,నిధులు వచ్చేందుకు కృషి చేసిన రేగా కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణపురంలో ముస్లిం, మైనారిటీ గ్రామకమిటీలు ఎన్నిక

*అశ్వాపురం,నవంబర్27,ప్రభాతవార్త.*



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో, పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనలతో, ముస్లింమైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో ఆదివారం కళ్యాణపురం ముస్లిం,మైనారిటీ గ్రామకమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షురాలిగా షేక్ జహెరా బీ,అధ్యక్షురాలిగా షేక్ ముస్కాన,ఉపాధ్యక్షురాలిగా షేక్ షాహీనా,ప్రధానకార్యదర్శిగా షేక్ సల్మా,సంయుక్త కార్యదర్శిగా షేక్ రాబియా బేగం,కోశాధికారిగా షేక్ ఫర్జానా మరియు పురుషుల కమిటి అధ్యక్షులుగా షేక్ ముల్తానీ,ఉపాధ్యక్షుడిగా సయ్యద్ యాకూబ్ అలీ,షేక్ ఖాసిం సాహెబ్,కోశాధికారిగా షేక్ వాహబ్,కార్యదర్శిగా షేక్ షేక్ మాలిక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అశ్వాపురం గ్రామశాఖ అధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ,ముస్లింమైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ బాజీబాబా,ప్రధానకార్యదర్శులు ఎండి జావెద్,ఎండి అబ్దుల్ అహ్మద్,షేక్ సత్తార్,షేక్ అమర్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజక అభివృద్ధి రేగాకే సాధ్యం

*అశ్వాపురం,నవంబర్27,ప్రభాతవార్త.*
పినపాక నియోజక అభివృద్ధి ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ 100కోట్ల రూపాయలు కేటాయించడంపట్ల ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి, కేసీఆర్ ప్లెక్సీ కి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ ఈ నిధులతో నియోజక వర్గంలో పెండింగ్ పనులన్నీ



పూర్తవుతాయన్నారు. మండలంలోని లోతువాగు, ఇసుకవాగులపై బ్రిడ్జీలు నిర్మించనున్నట్లు,వీటితో మారుమూల గిరిజనుల కల సాకారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు,గజ్జెల లక్ష్మారెడ్డి,నక్కబోయిన పాపారావు, ఐతం సత్యనారాయణ, బానోత్ రాందాసు,ఎస్సీ ఎల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్,మండల మహిళా కార్యదర్శి రావులపల్లి రాధమ్మ, మండల యువజనవిభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మంగళగిరి రామకృష్ణ, ఎస్టీసెల్ అధ్యక్షుడు కొర్సా దుర్గారావు,బీసీ సెల్ అధ్యక్షుడు మామిళ్ళ కనీష్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నయీమ్, రాసాల రమేష్,లకావత్ రామారావు,జూపెల్లి కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌లోకి నైనారపు నాగేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:*



పినపాక నియోజకవర్గం బీఎస్పీ పార్టీ నాయకులు నైనారపు నాగేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో నైనారపు నాగేశ్వరరావు టీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు.

## నిధులు మంజూరు పట్ల బిఆర్ఎస్ శ్రేణులు హార్షం

*పినపాక ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పినపాక నియోజకవర్గనికి 100 కోట్లు మంజూరు చేసినందుకు గాను పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గంధీ ఆధ్వర్యంలో బిఆర్ఎఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆదివారం ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్డు కూడలిలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ డైరెక్టర్లు కొండేరు రాము, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, కటకం గణేష్, శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెరిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా చిట్టి మల్లేష్, రామినేని ప్రసాద్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:*
పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన కమిటీని ఆదివారం స్థానిక సాయిరాం పంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన మండల గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కొమ్మ వెంకటమధుసూదన్‌రావు, మండల అధ్యక్షులుగా చిట్టి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా రామినేని ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బొలిశెట్టి గోపాలకృష్ణ, కార్యదర్శిగా ఆకుల మల్లిఖార్జున్, కోశాధికారిగా బండారి వెంకన్న, కార్యనిర్వ హక అధ్యక్షులుగా అటిక బిక్షం, ప్రచార కార్యదర్శులుగా కటకం సతీష్, తుంగల రాము, ఊడుగు ఆదినారాయణ, ప్రచార సహాయ కార్యదర్శిగా దామోదర్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ బుడగం రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్‌ల తోపాటు మరో 20 మందిని కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. తొలుత గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొమ్మ వెంకట మధుసూదన్‌రావును ఘనంగా సన్మానించారు.

# పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను జరపాలి

**- మావోయిస్టు ఇల్లెందు-నర్సంపేట ఏరియా కార్యదర్శి పిలుపు**

*గుండాల, నవంబర్ 27 ప్రభాతవార్త :*
పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుంచి 8 వరకు విప్లవోత్సాహంతో జరుకుందామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఇల్లెందు-నర్సంపేట ఏరియా కార్యదర్శి పాపన్న పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. పీడిత ప్రజానీకానికి అత్యంత ముఖ్యమైన రోజు డిసెంబర్ 2 నాటికి వీర ప్రజావిముక్తి గెరిల్లా సైన్యానికి 22 ఏళ్లు నిండుతాయన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 2 నుంచి 8 వరకు పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను ఇల్లెందు, నర్సంపేట ఏరియా వ్యాప్తంగా పట్టణ, గ్రామ, గ్రామ, వాడవాడన ఘనంగా విప్లవోత్సాహంతో జరుపుకోవాల్సిందిగా ప్రజానీకానికి పిలుపునిచ్చారు. విప్లవోద్యమాన్ని నిర్మూలన కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సమాధాన్ దాడిని తిప్పికొడుతూ వర్గపోరాటాన్ని గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఎందరో వీరులు ప్రాణాలు అర్పించారని, అమరులందరికీ తలవంచి జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించాలనే దుష్ట పథకం సమాధాన్ పథకాన్ని రూపొందించిందని, ఈ సమాధాన్ లక్ష్యం సామ్రాజ్యవాదుల, పెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడిని యదాతదంగా కొనసాగించడానికి చేస్తున్న ఒప్పందాలను అమలు పరచడానికి సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకత్వంలో నడుస్తున్న వర్గ పోరాటాన్ని నిర్మూలించే పథకంతో పోలీసు నియామకం చేసి అణిచివేత చర్యలకు నిధులు, బలగాలను కేటాయిస్తూ దాడులు చేస్తున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల విధానాలను అమలు చేయడానికి విత్తనాల హబ్బుగా చేస్తానని నకిలి విత్తనాలు ఇస్తుందని, రైతుబంధు, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ప్రజలకు అందడం లేదన్నారు. 5,6 షెడ్యూల్డ్‌ను గ్రామ సభలను తుంగలో తొక్కి హరితహారం పథకంతో ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న పోడు భూములలో మొక్కలు నాటుతు వారి భూములను జప్తు చేసుకుంటున్నారని తెలిపారు. పాకాల, కొత్తగూడ, గంగారం, గార్ల, బయ్యారం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములలో మొక్కలు నాటుతున్నారని, ప్రజల మౌళిక సమస్యలను ఏ ఒక్కటి కూడా పరిష్కరించకుండా పైపై సంస్కరణలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. అణిచివేత కోసం ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను పెంచుతూ పోలీసు బలగాలతో కార్డన్‌అండ్‌చర్చ్ పేరుతో గ్రామాలలో పోలీసులు ప్రజలను ఇబ్బంది పెడుతూ నిత్యం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు.

# శిక్షణ అభ్యర్థులకు అందుబాటులో స్టడీ మెటీరియల్





*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు దేహదారఢ్యంలో ఉచిత శిక్షణను 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో ఈరోల 3 నుంచి శిక్షణ ఇస్తున్న విషయం విధితమే. శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను కూడా ఆదివారం ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో స్థిపడాలంటే ముందు శ్రమ పడాలని, ముందున్న రెండు నెలలు కఠోర శ్రమ చేస్తే ఉద్యోగాన్ని ఉపాధి పొంది స్థిరపడతారని, అలా కాకుండా సోమరితనంతో కాలయాపన చేస్తే జీవితాంతం పశ్చాత్తాప పడాల్సి ఉంటుందన్నారు. కాలం వృధా చేయకుండా ఫిజికల్, రాత పరీక్షల కోసం నిర్విరామ కృషి చేయాలని కోరారు. ఒక లక్ష్యం పెట్టుకొని ఏకాగ్రతతో శ్రమిస్తే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల అభ్యర్థన మేరకు సింగరేణి గ్రంథాలయంఆలలో తెలుగు, ఆంగ్ల భాషలలో స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియగోం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ట్రైనర్ జైనులుద్దీన్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇల్లెందు కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి ఆదివారం ఇల్లెందు కోర్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది, న్యాయమూర్తులు, న్యాయవాదులతో మాట్లాడారు. ఇల్లెందులో చేపట్టనున్న కొత్త కోర్టు భవన నిర్మాణాలు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు.
ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం మరమ్మతులు కూడా చేపడతారని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇల్లెందు కోర్టు న్యాయమూర్తి ముఖేష్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



## సీతారాములు మృతి తీరని లోటు

*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*
కామేపల్లి పంచాయితీ పరిధిలోని కొర్రతండాలో ఇటీవలన మృతి చెందిన అజ్మీర సీతారాములు దశదిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు ఆదివారం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండలు ఉంటాయని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యాలాలు నాయక్, ఇల్లందు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, కొర్ర రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు గండు సాగర్, భూక్యా సీతారాములు, మహిళా నాయకురాలు కొర్రద్వాలి, అజ్మీర రమేష్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలుడు మృతి

*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*
చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన సంఘటన బర్లగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ పూచింది రాజు కథనం మేరకు 17ఏళ్ళ కుమారున్ని తండ్రి మంచిగా చదువుకోవాలని, ఆటో నడపవద్దని కోరారు. దీంతో మనస్ధాపం చెందిన ఆ బాలుడు పురుగుమందు సేవించి 20రోజుల క్రితం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని తండ్రి స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

## సంధాని మృతికి లక్ష్మయ్య సంతాపం

*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:* గుండాల మండలానికి చెందిన ఎంపీటీసీ ఎస్‌కె సంధాని మృతి పట్ల కామేపల్లి కాంగ్రెస్ నాయకులు రాయల లక్ష్మయ్య ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్ధించారు. వారి కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మంచి ఆత్మీయుడ్ని కోల్పోయానని అన్నారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు.




## పోలీసులతో సమావేశం నిర్వహించిన అటవీశాఖాధికారి



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
అటవీశాఖ అధికారులతో పోలీస్ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని అటవీశాఖ ఉన్నతాధికారి నీరజ్‌కుమార్ ట్రిబ్లివాల్ అన్నారు. ఇల్లెందులో ఆదివారం పోలీసు అధికారులతో నిర్వహించిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. పోడు భూములకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయిస్తుందని, అట్టి సర్వేలో ఏమైనా సమస్యలు కానీ, ఏ ఇతర సమస్యలు ఏర్పడినా, గొడవలు అయ్యే అవకాశం ఉందని తెలిస్తే పోలీస్ వారు అటవీశాఖ అధికారులు సమన్వయంతో అట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు పోలీసు శాఖ సహకరిస్తుందని ఇల్లెందు డీఎస్పి రమణమూర్తి తెలిపారు. సమావేశంలో ఇల్లెందు సీఐ బానోత్ రాజు, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, గుండాల సీఐ కరుణాకర్, ఇల్లెందు ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఇల్లెందు పోలీస్ సబ్‌డివిజన్లోని పలు పోలీస్‌స్టేషన్లకు చెందిన ఎస్ఐలు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలల క్రీడా కార్యదర్శిగా స్టెల్లా నియామకం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శిగా టి.స్టెల్లాను జిల్లా విద్యాశాధికారి ఇ.సోమశేఖరశర్మ నియమించారు. గత మూడేళ్లుగా కరోనా కారణంగా పాఠశాలలో క్రీడల నిర్వహణ పూర్తిగా నిషేదం చేయడంతో విద్యార్థులు క్రీడల్లో తీవ్ర నష్టపోయారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో రాష్ట్ర పాఠశాల విద్యా కమీషనర్ దేవసేన ఆదేశాలతో జిల్లా కార్యదర్శి నియామకం చేపట్టారు. ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో అందరి సమ్మతితో టి.స్టెల్లాను నామినేట్ చేశారు. ఈ నియామకం రానున్న రెండేళ్లు కొనసాగనున్నట్లు వెల్లడించారు. ఇల్లెందు ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ దార్మనికులుగా పనిచేస్తున్న స్టెల్లా మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, తగు సమయంలో క్రీడల నిర్వహణ చేపట్టి వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు. నియామకం పట్ల డీసీఈబి కార్యదర్శి ఎస్.మాధవరావు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రేవతి, పద్మజకుమారి, సుకుమారి, శ్రీనివాస్, సృజన, ప్రభావతి, రాంబాయి హర్షం వ్యక్తం చేశారు.

## మోడీ మన్‌కి బాత్ కార్యక్రమంలో జాలే

*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*
మద్దులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనుయాదవ్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మన్‌కి బాత్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. శ్రీను యాదవ్‌ను ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీజేపీ ఎంపిక చేసింది. ఈ విషయంను నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అతనికి సమాచారాన్ని అందించింది. మారుమూల ఏజన్సీ ప్రాంతానికి చెందిన తనను కార్యక్రమానికి ఎంపిక చేయడం పట్ల జాలే శ్రీను యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆనందోత్సవంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, ఓబీసీ సెల్ జిల్లా నేత వేముల వెంకటనారాయణ, పార్టీ శ్రేణులు, అభిమానులు, యువజనులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆనందోత్సవంతో ఆసక్తిగా తిలకించడం జరిగింది.

## ప్రజాప్రస్థానానికి 3500కి.మీ.పూర్తి

*దమ్మపేట రూరల్ ,నవంబర్ 27 ప్రభాతవార్త :*

వైయస్సార్ టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఆదివారం నాటికి 222 వరోజులు పూర్తి చేసుకొని 3500 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసిన సందర్భంగా ఆదివారం జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని కొమ్ముగూడెం లో వైయస్సార్టిపి మండల అధ్యక్షులు నట్టే రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సోయం విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాల వల్లనే షర్మిలమ్మ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఇప్పటికి తెలంగాణ లో 222 రోజులు పూర్తి చేసుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా, నర్సన్నపేట, జిల్లాలో



పర్యటించారన్నారు. అన్ని వర్గాల ప్రజల నుండి వచ్చే స్పందనకు షర్మిలమ్మ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తన స్వగ్రామంలో కేక్ కట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏసుపాదం, ధర్మయ్య, నరసింహారావు, మహేష్, వీరస్వామి, సత్యనారాయణ, జాపా జోగారావు, సోయం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నమోదు ప్రతీ పౌరుని బాధ్యత

## పేట నియోజకవర్గంలో 83శాతం ఆధార్ అనుసంధానం

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు ఆదివారం అశ్వారావుపేట మండలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. బూత్ కేంద్రాలలో నమోదు అవుతున్న వివరాలను పరిశీలించి బిఎల్ఓలకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్-2023 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించే ఈ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అశ్వారావుపేట 118 ఎస్టీ నియోజకవర్గంలో 83శాతం ఓటర్ అనుసంధానం పూర్తికాబడిందని అన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను ఉంచడం



జరిగిందని వాటిని ఓటర్లు పరిశీలించుకోవాలని ఆ జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని అన్నారు. సవరణలు ఓటు తొలగింపు, కొత్త ఓట్ల నమోదు, 2023 జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు నమోదు అయిన ప్రతీ ఒక్క ఓటరు వారి యొక్క ఆధార్ నెంబర్‌ను తమ ఓటుకు 6బి ఫారం ద్వారా అనుసంధానం చేసుకొనుటకు సంబంధిత బూత్ స్థాయి అధికారుల వద్ద నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలో ఎన్నికలు జరిగే సమయం దగ్గర పడుతున్న క్రమంలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

# పేటలో మంచు దుప్పటి-కనువిందు చేసిన పొగమంచు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పరిసర ప్రాంతాలలో పొగమంచు ఆదివారం కనువిందు చేసింది. మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు మంచుతో దోబూచులాడుతూ కనిపించాయి. పొగమంచు తెల్లవారుజాము 5గంటల నుండి దాదాపు 8.30గంటల వరకూ మంచు అధికంగా కురవడంతో రహదారులను కమ్మేసింది. పలువురు కమ్మిన మంచు అందాలను ఉత్సాహంగా ఆస్వాదిస్తున్నారు. దీంతో మంచు ప్రభావం అధికంగా ఉండటంతో వాహన దారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.





రహదారులపై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో లైట్‌లను వేసుకొని ప్రయాణం సాగించారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక కష్టంతో వాహనాలను నడుపుతున్నారు.

# ఓటరు నమోదు కేంద్రాలు తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు ఆదివారం దమ్మపేట మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బిఎల్ఓల వద్ద రిజిస్టర్‌లను నమోదు ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిఎల్ఓలు తప్పకుండా ఉండి 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు నమోదు దరఖాస్తులు



స్వీకరించాలని అన్నారు. ఓటరు నమోదుపాటు జాబితాలో పేర్లు మార్పులు చేర్పులు, నియోజకవర్గం మార్పు, పోలింగ్ స్టేషన్ మార్పు వంటివి దరఖాస్తులు బిఎల్ఓలు తీసుకుంటారని తెలిపారు. జాబితాలో డెత్ ఓటర్‌లను గుర్తించి తొలగించడం జరుగుతుందని అన్నారు. 6బి ద్వారా ఆధార్ అనుసంధానం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వామి, ఆర్ఐ, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్‌ఫెడ్ చైర్మన్‌ను సత్కరించిన ఆలయధర్మకర్తలు



*దమ్మపేట రూరల్ ,నవంబర్ 27 ప్రభాతవార్త :*

మండల పరిదిలోని గొర్రెగుట్ట గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారిని ఆదివారం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి దంపతులు దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు అడపా రామకృష్ణారావు దంపతులు పూర్ణకుంభం తో ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు విజయసారధి నేతృత్వంలో వేధమంత్రాలతో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు గావించారు. అనంతరం ఆలయకమిటీ వారిచే శాలువాతో ఘనంగా సత్కరించారు. చైర్మన్ దంపతులకు మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్లు కళ్యాణ్ గౌడ్, బాలకృష్ణ , కిరణ్, తుమ్మల వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, ఓబుల సత్యం, రమణయ్య, చంద్రరావు, ఏలూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి



*దమ్మపేట రూరల్ ,నవంబర్ 27 ప్రభాతవార్త :*

కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా అంతా మంచే జరుగుతుందని, అధైర్య పడవద్దని కార్యకర్తలకు ఖమ్మం జిల్లా మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పారు. ఆదివారం మండల టిఆయర్‌యస్ నాయకులు కోటగిరి సత్యంబాబు మనవరాలి ఫంక్షన్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్బంగా పలువురు కార్యకర్తలు, అభిమానులు పొంగులేటిని కలిసేందుకు వచ్చారు. ఈ సందర్బంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో నన్ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతుందని, కార్యకర్తలు అధైర్య పడవలసిన పనిలేదన్నారు. కార్యకర్తలు ఎక్కడ ఉంటే అక్కడ పొంగులేటి ఉంటాడని అన్నారు. ఈ సందర్బంగా కోటగిరి సత్యంబాబు, యంపిటిసి కోటగిరి సత్యవతి దంపతుల మనవడు. మనవరాలిని చిరునవ్వుతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆయన వెంట పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:*




పురుగు మందు సేవించి యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. మండల పరిధిలోని పాత నారంవారిగూడెంకు చెందిన సంగా మహేష్ కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఇళ్ల కోసం నిరీక్షణ-పివో గారు...కనికరించరూ..

## -ఆదివాసీల ఆవేదన









*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 27*

కూలిపోతున్న ఇళ్లలో నివాసం ఉండలేక విధిలేని స్తితిలో బతుకులు ఈడుస్తూ భయం గుప్పిట్లో గిరిజన కుటుంబాలు నివసిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువు కావడంతో ఐటిడిఎ పివో గారు తమ ఇళ్ల గురించి పటి ంచుకోరూ అంటూ ఆదివాసీ గిరిజన కుటుంబాలు మొరపెట్టుకున్నాయి.. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి...సంవత్సరాలు దాటుతున్నా కూలటానికి సిద్దంగా ఉన్న ఇళ్లలోనే నివసిస్తూ ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిసి ్తతుల్లో గిరిజన కుటుంబాలు కాలం వెళ్లబుచ్చుతున్నాయి. ప్రతి ప్రజాప్రతినిధికి తమ గోడు విన్నవించుకోవటం పరిశీలిద్దాములే అన్న హామీలు తప్ప ఆచరణకు నోచుకోని ఇళ్ల కోసం గిరిజనులు సంవత్సరాల తరబడి నిరీక్షిస్తున్నారు రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన కుటుంబాలు తమ కుటుంబాలను పోషించుకోవడానికే సరిపోని ఆదాయాలతో సొంత ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక కూలీపోతున్న ఇళ్లకు పక్కనే రేకులు, తడికలు కట్టుకుని తమ కుటుంబాలతో జీవనం కొనసాగిస్తున్న తీరుకు నిదర్శనం, ఎంఎల్ఏ గారు..ఈ సారైనా మాపై దయచూపి ఇళ్ల నిర్మాణాలకు నిదులు మంజూరు చేస్తారని వేయికళ్లతో చూస్తున్న 50 గిరిజన కుటుంబాల జీవన పోరాటం ఇది..వివరాలో ్లకి వెళితే ...సింగరేణి మండలం గుట్టకింద గుంపు గ్రామంలో 50కి పైగా గిరిజన కుటుంబాలు కూలీపోయే ఇళ్లల్లోనే నివసిస్తున్నారు. వర్షాకాలం తడుస్తూ, చలికాలం గజగజ వణుకుతూ ఎండాకాలం ఎండ వేడిమితో జీవనం కొనసాగిస్తున్నారు 20 ఏళ్ల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో గిరిజన కుటుంబాల ఇళ్లు పూర్తిగా కాలిపోయిన క్రమంలో అప్పటి ప్రభుత్వాలు మంజూరు చేసిన ఇళ్లు నాణ్యత లోపించిన కారణంగా నేడు ఇనపరాడ్లు తేలి కూలిపోయే పరిసి ్తతి నెలకొంది. ఇంటి పైకప్పులు వంగి పోవడం, ఇనుపరాడు ్ల తేలడంతో పడుతున్న ఇబ్బందులను బాదితురాలు ఈసం రామకోటమ్మ వివరిస్తూ తమ కుటుంబంలో ఏడుగురు సభ్యులు ఉన్నామని వర్షాకాలం వస్తే వరదనీటితో ఇళ్లు నిండిపోతుందని అన్నారు తమ ఇంటిలో వంటగది, ఇతర గదులకు కూడా ఇనపరాడ్లు వంగిపోయాయన్నారు ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మరో బాధితురాలు ఈసం వెంకటలక్ష్మీ మాట్లాడుతూ ఇంట్లో ఉండలేని పరిస్తితి ఉన్న క్రమంలో రేకులు వేసుకుని చుట్టూ తడికలు కట్టి కాలం వెళ్లబుచ్చుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గ్రామ సర్పంచ్ ఎట్టి రజిని రామారావు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నా ఎవరూ తమ బాధలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా మాపై కరుణ చూపలేదని వాపోయారు. నేడు రాష్ట్రప్రభుత్వం సొంత ఇంటికి రూ. 3 లక్షలతో మంజూరి చేస్తామని తెలిపిన క్రమంలో వైరా ఎంఎల్ఏ రాములునాయక్ తమ కుటుంబాల పరిస్తితి అర్ధం చేసుకుని ఇళ్లు మంజూరి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఎ వంటి సంస్తలు గిరిజన అభ్యున్నతికోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలుపుతున్నారేగాని మండల కేంద్రమైన కారేపల్లికి ఆరు కిలోమీటర్ల దూరంలో గల ఈ ఆదివాసి గ్రామాన్ని గిరిజనుల స్తి ్తగతులు గుర్తించకపోవడం గమనార్హం. ఇక ఈ గ్రామంలో అంతర రహదారుల పరిసి ్తతి అద్వాన్నంగా ఉంది. కేవలం మట్టి రహదారులతోనే గిరిజన కాలనీలు ఉన్నాయి. ఇటీవల ఎస్సి,ఎస్టి సబ్ప్లాన్ నిధుల కింద రోడ్లు మంజూరి అయ్యాయని తెలిసినా పేర్లు మార్పుతో ఇంత వరకు రోడ్లను వేయకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఎన్నికలు వచ్చేలోపైనా గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణంతోపాటు అంతర రహదారులకు సిసిలు ఏర్పాటుచేస్తారని

# షిరిడి సాయి మందిరంలో రుద్ర సహిత చండీయాగం

*వైరా,నవంబర్27,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో షిరిడి సాయిబాబా మందింలో మూడు రోజులపాటు రుద్ర సహిత చండీయాగం తెనాలి వారిచే 16 మంది బ్రాహ్మణులచే నిర్వహిస్తున్నారని ఆలయ చైర్మన్ పొడపాటి



నాగేశ్వరరావు తెలిపారు. చండీయాగం నిర్వాహకులు అనుమోలు దీపక్శర్మ, రంగుబట్ల ప్రసాద్శర్మ మాట్లాడుతూ పార్వతీపరమేశ్వరులు నవదుర్గలు బ్రహ్మ కలిశం వరుణ కలశంతో యాగం నిర్వహిస్తామని తెలిపారు. రుద్ర సహిత చండీయాగం ముందుగా విగ్న నాయకుడికి పూజించి ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి కావాలని కోరుతూ వినాయకుని పూజిస్తారని హిందూ పురాణాల ప్రకారం అత్యంత శక్తి స్వరూపిణి చండీ జీవితంలో ఎదురయ్యే కష్టాలు తొలగించడానికి ఆనందమైన జీవితం గడపడానికి సిరి సంపదల కోసం చండీ హోమం



నిర్వహిస్తారని తెలిపారు. ఈ రుద్ర చండీ హోమం నిర్వహించడం వలన జీవితంలో ఉన్న ప్రతికూల అంశాలు తొలగిపోతాయని చండీయాగం చేసినప్పుడు నవగ్రహాలను అవాహన చేసుకొని చేయడం జరుగుతుందని



తెలిపారు. సప్త స్థితిలో ఉన్నటువంటి 13 అధ్యాయాల ప్రకారంగా చండీ హోమం చేసేందుకు 13 రకాల భిన్నమైన పదార్ధాలను వాడటం జరుగుతాయని తెలిపారు. ఈ యాగం చేయడం వలన శివుని అనుగ్రహం పొంది తద్వారా అపమృత్యు భయాలు తొలగింపబడి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నుండి విముక్తి పొంది శకినత సంపన్నులు అవుతారని తెలిపారు. హోమం చేయడం వలన మృత్యువు మీద విజయాన్ని సాధించడానికి రుద్ర హోమం



చేస్తారని బ్రాహ్మణులు తెలిపారు. ఈ రుద్రయాగం అత్యంత శక్తి అయిందని, యాగం చేసినా చూసినా పుణ్యం చేకూరుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు తెలిపారు. రుద్ర సహిత చండీయాగంను ఇంగువ పవన్కుమార్ శర్మ, ఇంగువ ప్రశాంత్శర్మ, ఇంగువ ఆంజనేయశర్మ పర్యవేక్షణలో యాగం జరుగుతుందన్నారు. యాగంలో ఆలయ కమిటీ సెక్రటరీ రాయల నారాయణరావు, సభ్యులు మాదినేని ప్రసాద్, మిద్దె సుబ్బారావు, లగడపాటి బోసు, నల్లమోతు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు సోమవరంలో ఓటు హక్కు నమోదు

*వైరా,నవంబర్27,ప్రభాతవార్త:*

ఓటు హక్కు అనేది ప్రజాస్వామనయంలో ఎంతో విలువైంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. నవంబర్ 26,27, డిశెంబర్ 3,4 తారీఖుల్లో ఓటు నమోదు కార్యక్రమం ప్రాధమి కోన్నత పాఠశాల సోమవరంలో జరగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఉప్పలి, అంగన్వాడీ టీచర్ మైబూబీ పాల్గొన్నారు.







## సిసి కెమెరాల ఏర్పాటుపై సమీక్ష





*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 27*

శాంతి భద్రతలు పరిరక్షణ క్రమంలో కారేపల్లిలో సిసి కెమెరాల ఏర్పాటుకు సంబందించి ఆదివారం చిరువ్యాపారులతో కారేపల్లి పోలీస్స్టేషన్లో రూరల్ సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్ఐ పి రామారావులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిరంతర రక్షణ కోసం వ్యాపార కూడళ్ల ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు తమ దుకాణాల సముదాయం ముందు సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా కారేపల్లిలో గల ప్రదాన కూడళ్ల ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు సంబందించి స్వచ్చంధంగా వచ్చిన వారితో కమిటిని ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటి ఆధ్వర్యంలోనే నిర్వహణ, కెమెరాల ఏర్పాటు ఉంటుందన్నారు. గ్రామాల్లో పలు రకాల వ్యాపారాలు నిర్వహించుకునే వ్యక్తులను ఒక్కొక్కరిని ఆయా వ్యాపారాలకు ప్రతినిదులుగా తీసుకుని కమిటి ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కారేపల్లిలో ప్రధానంగా తాహశీల్దార్ కార్యాలయం, అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్, మసీదుసెంటర్, సినిమా హాల్ సెంటర్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాల్సిన ప్రాంతాలుగా గుర్తించారు. కారేపల్లిలో పూర్తిస్థాయిలో సిసి కెమెరాలు త్వరలో ఏర్పాటుకు కమిటి ఆధ్వర్యంలోనే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఓటర్ నమోదు ప్రతిపౌరుడి బాధ్యత



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 27*

18 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదుచేసుకోవాల్సిన బాద్యత ఉందని సింగరేణి తాహశీల్దార్ కోట రవికుమార్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు నిర్వహించిన ఓటర్ల నమోదు ప్రక్రియ ఆదివారం మండల వ్యాప్తంగా 61 పోలింగ్స్టేషన్లలో కొనసాగింది. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25,26,27, 28 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని తాహశీల్దార్ కోట రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం నవంబర్ నెల రెండురోజుల పాటు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టామన్నారు. మండల వ్యాప్తంగా 61 పోలింగ్ స్టేషన్లలో బూత్లెవల్ ఆపీసర్లు పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు శనగ బేబీ, తలారి విజయకుమారి, బి రోజారమణి పాల్గొన్నారు.

# కూలీల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పోరాటాలకు సిద్ధంకండి

తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 27

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా వర్క్‌షాపు తల్లాడ హైస్కూల్‌లో పగడపల్లి ఏసు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బికెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కబాల మల్లేష్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొన్నారు. బాల మల్లేష్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ కూలీల పేదల జీవితాలు దుర్లభం అయ్యాయని , ధరల పెరుగుదలతో ఏమి కొనలేని తినలేని పరిస్తితుల్లో భారత దేశం ఆకలి చావుల వైపు చూస్తుందని అన్నారు. బడుగు బలహీనవర్గాలుగా ఉన్న వ్యవసాయ రంగ రతైలు మీద ఎలాంటి సబ్సిడీలలు లేకపోగా వారిపై ధరల ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు జాతీయ ఉపాధి హామీని 200 రోజులకు పెంచాలని అన్నారు





భారతీయ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలుగా ఉన్న వారికోసం భూమికోసం, భుక్తి కోసం, పోరు సాగుతుందని ఎంతో మంది బలహీనులకు అండగా ఉంటుందని బికెఎంయు అని భవిష్యత్‌లో కూడా పేదల పక్షాన పోరాటాలు చేసే ఏకైక సంఘం అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ అండదండలు అందిస్తుందన్నారు పేదవాడిడే ఈ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, వ్యకాస జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంటు ఆదినారాయణ, మహిళా సమైక్య వర్కింగ్ ప్రెసిడెంటు తాటి నిర్మల, రైతు సంఘం సీనియర్ నాయకులు నల్లమోతు నరసరావు, తల్లాడ మండల కార్యదర్శి రమేష్, అఖిల భారత యువజన సమైక్య నాయకులు మద్దోజు శ్రావణ్‌కుమార్, తమ్మారపు వెంకటేశ్వరులు, రామలక్ష్మి, కిరణ్, జ్యోతి, మాజీ ఎంపిపి వీరభద్రం, వేముల రాంబాబు, రవీందర్, రమేష, సైదులు పాల్గొన్నారు.




## టేబుల్ టెన్నీస్‌లో బాలభారతికి బంగారు పతకాలు



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 27

ఈనెల 25,26 తేదీలలో మేడ్చల్ డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల టేబుల్ టెన్నీస్‌లో బాలభారతి విద్యాలయ విద్యార్థులు కోటగిరి హితేష్, ఈ హరిలు బంగారు పతకాలు సాధించారు. పది సంవత్సరాల విభాగంలో జరిగిన డబుల్ ఫైనల్స్ టేబుల్ టెన్నీస్‌లో హైదరాబాద్‌కు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ఓడించి బంగారు పతాకాన్ని సాదించారు. ఫైనల్‌లో 11-08.11-06 వరుస సెట్లలో విజయం సాధించారు. రాష్ట్ర స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన బాల భారతి విద్యాలయ విద్యార్థులను కళాశాల ఛైర్మన్ కోటగిరి ప్రవీణ్, జిల్లా క్రీడ అధికారి పరందామరెడ్డి, జిల్లా టేబుల టెన్నీస్ అసోసియేషన్ అధ్యక్షులు జంగాల సునీల్‌కుమార్, కోశాధికారి డాక్టర్ శశికుమార్, గౌరవాధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ నందన్, కార్యదర్శి వివిఎస్ మూర్తిలు అభినందించారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు : సండ్ర

**నాలుగేళ్లలో 3,001 మందికి**

**రూ.17 కోట్లు సిఎం చెక్కులు పంపిణీ**

సత్తుపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాజకీయాలకు అతీయతంగా పంపిణీ చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. దీనిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో 2019 నుంచి ఇప్పటి వరకు 3001 మందికి రూ. 17 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదలకు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 622 మందికి రూ. 2 కోట్ల 97 లక్షల 74 వేల 275 ల చెక్కులు మంజూరయ్యాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీముభాకర్ పథకంలో నూతనంగా 276 మంది లబ్దిదారులకు రూ. 2 కోట్ల 77 లక్షల 32 వేల 132 ల చెక్కులు మంజూరయ్యాని, ఇట్టి చెక్కులను నేటి నుంచి గ్రామాలలోని ఇంటింటికీ తిరిగి అందజేసేకార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ సదర్భంగా తెలిపారు. తెలంగాణలో టీఆరెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గరి నుంచి వైద్య ఆరోగ్య రంగాన్ని దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్, వంటి పథకాలను రాజకీయాలకు అతీయతంగా దేశంలోనే అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. సత్తుపల్లి మండలంలోని రోడ్లు లేకుండా ఉన్న ప్రతి గ్రామానికి రోడ్లు వేయించామని, ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధివైపు ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలుగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలారాణి,జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, జీ సీసీబీ డైరెక్టర్, సొసైటీ ఛైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఆత్మ ఛైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, డి.రాంబాబు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎ స్కె. రఫి, మల్లూరు అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గార్ల ఒడ్డు ఆలయానికి పాదయాత్ర



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 27

వాళ్లంతా యువకులే...అందరూ వ్యాపారులే..అందులో ఆదివారం ఉదయం 10 కిమీ దూరంలోని గార్ల ఒడ్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పాదయాత్ర ప్రారంభించారు. మద్యలో రెండు ఆలయాలను సందర్శించారు. ఆలయంలో దేవుడ్ని ఏమి కోరుకున్నారని అడగ్గా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి దిలీప్, వేములపల్లి నరసింహారావు, షరాబు మణికంఠ, వెన్నా శేషగిరి, నిఖిల్‌స్వామి, బున్నా చైతు, పసుమర్తి కిషోర్, సందీప్, సుదాకర్, అనుమోలు అజయ్, సందీప్, నెరెళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాదారులకు అన్నదానం



సత్తుపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:

పట్టణంలోని హరిహరాత్మజ అయ్యప్ప స్వామివారి ఆలయ ట్రస్టు బోర్డు కోశాధికారి దురిశేటి శ్రీనివాస్, అనురాధ దంపతుల కుమారుడు హరి సాయి పుట్టి రోజు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలాధారులకు అన్నప్రసాదాన దానం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, మండలపల్లి, అశ్వారావుపేట మండలాలకు చెందిన సుమారు 400 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ ద్రోణం మల్లిఖార్జున శర్మ, మాజీ ఛైర్మన్ వందనపు సత్యనారాయణ, బొంతు శ్రీనివాసరావు, దోసపాటి అమరలింగేశ్వరరావు, పాలిశెట్టి శివ కుమార్, భీమిశెట్టి శ్రీనివాస్, గుడిమెట్ల సోమేశ్వరరావు,ఉప్పలపాటి మణికంఠ, (ఎస్ఆర్ఐ), మాదిరెడ్డి మురళీ కృష్ణ, నల్లజర్ల చంద్రరావు,వాగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోరుకొండిలో సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి



కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకోరుకొండి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. పెద్దకోరుకొండి మహేష్‌బాబు యూత్ సభ్యులు పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం పెద్దకోరుకొండి ముత్యాలమ్మ సెంటర్‌నందు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వేము రత్నమ్మ - ఇస్సాకు, పెద్దకోరుకొండి యూత్ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండి రాము, గ్రామ అభిమానులు, సున్నా నాగార్జున, ఆర్ఎంపి పి. వెంకటేశ్వరరావు, అచ్చయ్య, దేవభక్తిని సత్తిబాబు, మాచర్ల బజారు, షేక్ చిన్నయ్య, షేక్ అసాన్, మైబు, జాను, ఖాసీం, భద్రయ్య, మహమ్మద్, యేసు, ఏసోబు, కుటుంబరావు, బండి కృష్ణ, ప్రమోద్, ఉపేంద్రరెడ్డి, నాగరాజు, నాగార్జున, వెంకి తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల కృష్ణ మృతికి సంతాపం

తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 27

గౌడ సంఘం మండల అధ్యక్షులు గుండ్ల కృష్ణ మృతికి ఆ సంఘ నాయకులు పెరిక నాగేశ్వరరావు, రావుల గోపి గౌడ్, మొక్కా బసవయ్య, కృష్ణార్జున్, గుండ్ల నాగయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు.

## పెనుబల్లిలో నేషనల్ ఛాంపియన్ షిప్ ప్రారంభం



పెనుబల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లి మేజర్ పంచాయితీ సప్తపది ఫంక్షన్‌హల్‌లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇ. శ్రీకాంత్, బ్లాక్ బెల్ట్ అఫీషియల్ రిఫరీ అండ్ జడ్జి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 9వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ - 2022ను జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించి, కమిటీ సభ్యులు, ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కరాటే పోటీలకు వచ్చిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటర్ నమోదును పరిశీలించిన తహాశీల్దార్

కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని పోలింగ్ బూత్‌లలో శనివారం, ఆదివారం ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తహాశీల్దార్ బాబ్జి ప్రసాద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓ సహకారంతో నమోదు కార్యక్రమం చేర్పులు, మార్పులు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

# టిఆర్ఎస్ బలోపేతం చేసేందుకు కృషి చేయాలి: ఉన్నం పిలుపు





*నేలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:* టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ రాభోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. గ్రామాలలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు. టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు చేరువ అయ్యే విధంగా పని చేయాలని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు గ్రామాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ప్రతి బూత్ లెవల్ పరిధిలోని వంద మంది ఓటర్‌లకు ఒక సమర్ధుడైన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను ఎంపిక చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాభోయే ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ

కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, స్ధానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, స్ధానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్ధానిక ఎంపిపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, నేలకొండపల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల టిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, కైలాసపు వెంకటేశ్వర్లు, కుండా శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, మోరం మల్లయ్య, పగిడికత్తుల రాంబాబు, ఆదాం, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, టిఆర్ఎస్ పార్టీ అనుభంద సంఘాల

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :* మండల పరిధిలో తెల్దారపల్లి జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన 2008వ సంవత్సారానికి చెందిన పూర్వ విద్యార్థులు తెల్దారుపల్లి మామిడితోటలో ఆదివారం గెట్ టూ గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మైమరిచిపోయారు. ఆనందంతో ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని ఒక రోజు చిన్న నాటి స్నేహితులతో ఆనందంగా గడిపారు. సుమారు 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణశ్రీ, భాగ్యరేఖ, పాషా,విమల కుమారి, గౌడ్, సంజీవరెడ్డి, కృష్ణమోహన్, రాంబాబు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల పక్షపాతి జయరాంరెడ్డి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* సీపీఐ నాయకులు మందపాటి జయరాంరెడ్డి 24వ వర్ధంతిని తూరుబాక గ్రామంలో ఆయన స్మారప స్థూపం వద్ద సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కిలిమి ఎల్లారెడ్డి మాట్లాడుతూ .. ఉమ్మడి రాష్ట్రంలో సీపీఐ పార్టీలో పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా, ఉమ్మడి రాష్ట్ర సీపీఐ సమితి సభ్యుడిగా రైతుల పక్షాన నిలబడి, కార్మికుల, కష్టజీవుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిన అమరజీవి జయరాంరెడ్డి అని ఆయన కొనియాడారు. తూరుబాక గ్రామంలో దళిత గిరిజన ప్రజల కోసం తన స్వంత భూమిని, వారి నివాస స్థలం కోసం కేటాయించిన గొప్ప వ్యక్తి జయరాంరెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంపాల నాగిరెడ్డి, బి.లింగయ్య, దర్ల పున్నం, ఎం.సుధాకర్‌రెడ్డి, పలువురు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హామీల అమలుకు పోరాడుతా:ఎంపి ఉత్తమ్



*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త* తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య, గృహాల హామీల అమలుకు వారితో కలిసి పోరాడుతానని పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ద్వితీయ మహాసభలో ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అణిచివేతతో నేడు పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందన్నారు. జర్నలిస్టులు సమాజంలోని సమస్యలను వెలికి తీయాలన్నారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్ట్‌లకు ఆరోగ్య కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందన్నారు. సమాజ చైతన్యానికి జర్నలిస్టులే నాంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతంలో జర్నలిస్ట్‌ల పాత్రమరువలేనిదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మద్య జర్నలిస్టులు వారధిగా ఉంటూ సమస్యలను వెలుగులోకి తెస్తుపరిష్కర మార్గం చూపుతూ చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగులలింగయ్య యాదవ్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, కల్లూరి సత్యనారాయణ, చలసాని శ్రీనివాస్, మిక్కిలినేని శ్రీనివాస్, దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కోలా నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:* మండలం పాతలింగాల గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 30వ,తేదీన నియోజకవర్గ కేంద్రంలో చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి, దశల వారీగా రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణకు గోపాల్‌రెడ్డిని నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్‌కుమార్‌గౌడ్ ఆదివారం పత్రాన్ని జారీ చేశారు. గోపాల్‌రెడ్డిని నియమించడం పట్ల మండల కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. రైతు బాంధవుడు గోపాల్‌రెడ్డిని నియమించటం అభినందనీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## డైలీవేజ్‌వర్కర్‌ల సమస్యలు పరిష్కరించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గత నెల రోజులుగా ఆశ్రమ పాఠశాల, హస్టల్స్‌లలో నిరవధిక సమ్మె చేస్తున్న డైలీవేజ్ వర్కర్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని దుమ్ముగూడెం మండలం గౌరారం యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరారం గ్రామంలో ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల భోజన సౌకర్యం కోసం గౌరారం యువత వంటవార్పులో ఆదివారం పాల్గొని సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. డైలీవేజ్ వర్కర్‌ల సమ్మె కారణంగా ఆశ్రమ పాఠశాలలో ఉంటున్న విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించడంలో అనేక అవస్థలను ఉపాధ్యాయులు పడుతున్నారని, డైలీవర్కర్‌లు గైర్హాజరు అవ్వడంతో ఉపాధ్యాయులే వంట వార్పు చేసి విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారని, ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, డైలీవేజ్ వర్కర్‌ల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ముందు సమ్మె చేస్తున్న డైలీవేజ్ వర్కర్‌లకు వారు మద్దతును ప్రకటించారు.

## న్యాయస్థానాల సాధన కోసం దశల వారీగా పోరాటం

*కోదాడ రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త* సూర్యాపేట జిల్లాలోని కోదాడలో పెండింగ్‌లో ఉన్న న్యాయస్థానాల ఏర్పాటు, వాటి సంబంధమైన సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటాలు సాగించేందుకు కోదాడ బార్ అసోసియేషన్ తీర్మానించింది. ఆదివారం కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిఆవేదన వ్యక్తం చేశారు. సరైన భవనం లేక న్యాయాధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది అవస్థలు పడుతున్నారన్నారు. కోర్టు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కోదాడకు సబ్ కోర్టు మంజూరు చేసి సంవత్సరం గడిచినా నేటి వరకు ఆర్థిక అనుమతులు ఇవ్వకపోవడంతో కోర్టు ప్రారంభం కాలేదన్నారు.

# పాపం పంచాయతీ కార్యదర్శులు

**ఒకవైపు పని ఒత్తిడి... మరోవైపు**

**సూటిపోటి మాటలు**

**- కార్యదర్శుల కష్టాలతో ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు**




<u>చంద్రుగొండ, నవంబర్ 27 - ప్రభాతవార్త:</u> ప్రభుత్వ ఉద్యోగమంటే ఎగిరి గంతేస్తారు. ఒక్కసారి ఉద్యోగం వచ్చాక రాజీనామా చేయాలని ఎవరు అనుకోరు. కానీ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి వేరేలా ఉంది. బాధ్యతలు, పని ఒత్తిడికి తట్టుకోలేక ఎప్పుడు రాజీనామా చేయాలా అని చూస్తున్నారు. అధికారులు అనుసరిస్తున్న వైఖరి వల్ల ఏ పని చేయాలో... ఏ పని చేయకూడదో తెలియక పని ఒత్తిడికి లోనవుతున్నారు. అధికార, రాజకీయ ఒత్తిళ్ల నేపద్యంలో దాదాపు వందల మంది రాజీనామా చేసినట్లు సమాచారం. సరైన పని వాతావరణం లేక అభద్రత భావం వెంటాడుతోంది. ఏ సందర్భంలోనైనా తొలగించే వీలుగా షరతులు అభద్రతా భావంలోకి నెట్టేస్తున్నాయి. త్వరలో సర్వీసు కాలం పూర్తి చేసుకోబోతున్నా కూడా వారికి ఆ సంతోషమే లేదు. గ్రామస్థాయిలో వివిధ రకాల పనులతో ఒత్తిడి పెరగడంతో పాటు విధుల నిర్వహణలో స్థానిక నేతలు, అధికారుల నుంచి వేదింపులు ఎక్కువయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే తరహాలో ఇక్కడ కొత్త కోణంలో కార్యదర్శులను వేదించడం, వారి మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించడం అధికారులకు పరిపాటిగా మారింది. ఒక్కసారి వివరాల్లోకి వెళ్తే విషయం అర్ధమవుతుంది. జిల్లాలోని చంద్రుగొండ మండలంలో 14 పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు, పురుషులతో పాటు మహిళలు కూడా ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం విధుల్లో చేరిన కార్యదర్శులు గ్రామాల్లో తమ విధులు నిర్వహించుకుంటూ గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, ఇతర పనులు చేసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా కరోనా మహమ్మారి వచ్చి పడింది. దీంతో గ్రామాల్లోనే పారిశుధ్యం, హరితహారం పనులు కీలకమైనవి. రెండు సంవత్సరాలు కష్టపడి అధిగమించినా కార్యదర్శులకు ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు చేస్తోన్న ఎఫ్ఏలను తొలగించి ఆ పనులు కూడా కార్యదర్శులకే అప్పజెప్పారు. అవి కూడా చేసుకుంటూ పోతున్న క్రమంలో ఫారెస్టు అధికారులతో పోడు భూములు సర్వేలంటూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామ పంచాయతీల్లో వేగవంతం చేయాలని అధికారులు ఉరుకులు పరుగులు పెట్టిస్తూ పనులు చేయిస్తున్నారు. ఇలా పనులు చేయడం, చేయించడం భారంగా భావించిన కొందరు కార్యదర్శులు తమ నిండు ప్రాణాలను సైతం తీసుకున్న సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా ఉన్నాయి. మరికొందరు విధి నిర్వహణలో ప్రమాదాలు గురై మృతి చెందిన కార్యదర్శులు కొందరు ఉన్నారు. వీటన్నింటినీ అధిగమించి పనులు చేస్తున్న కార్యదర్శులపై మండలంలో ఉన్న ఇద్దరు అధికారులు కార్యదర్శులపై కక్షకట్టినట్లుగా వ్యవహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది వారి పరిస్థితి. ఆ ఇద్దరు అధికారులు సరిగా కార్యాలయానికి రారు. వచ్చినట్లు ఏదో ఒక ఊరిలో ఫోటో దిగి వాట్సాప్ గ్రూపుల్లో విధి నిర్వహణలో ఉన్నట్లు సీన్ క్రియేట్ చేసి ఫోటోలో పోస్ట్ చేసి ఆపై ఇళ్లకే పరిమితమవుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఉన్నతాధికారుల రిపోర్టు అడిగారంటూ ఇంట్లో ఉండే ఆ రిపోర్టు... ఈ రిపోర్టు అంటూ నిమిషాల వ్యవధిలోనే రిపోర్టు రెడీచేయాలంటూ తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని కక్క లేక మింగలేక లోలోపల కుమిలి పోతున్నారు. మీటింగులు అంటూ సమయ పాలన లేకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు మీటింగ్ పెడుతూ నానా రకాలుగా ప్రశ్నలతో సూటిపోటిమాటలతో ఎత్తి పొడుస్తున్నారని, మనో వేదనకు లోనవుతున్నారు. మహిళా ఉద్యోగులు లేక వయసు పై బడిన వారు ఎవరైనా ఓ గంట పర్మీషన్ ఇవ్వాలని కోరినా ససేమీరా మీరు ఏమైనా పర్మినెంట్ ఉద్యోగులు అనుకుంటున్నారా.. మేమిచ్చే రిపోర్టు పైనే మీ ఉద్యోగం ఉంటుందో ఊడిపోతుందో అంటూ భయ పెడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఇక బ్లాక్ మెయిలింగ్ చేసుకుంటూ మాతో పని చేయించుకుంటూ వారు ఉన్నత అధికారుల వద్ద శబాష్ అనిపించుకోవంతో పాటు ఉత్తమ అవార్డుల కోసం కార్యదర్శులను తొక్కేస్తున్నారని తెలుస్తుంది. ఇదిలా ఉండగా మండల అభివృద్ధి కార్యాలయ మహిళా ఉద్యోగి తన అధికార అహంకారంతో కార్యదర్శులను చులకనగా మాట్లాడటం, తోటి ఉద్యోగుల ముందే నిలబెట్టి పరువు తీస్తున్నారంటూ కారర్యదర్శులు విలేఖరుల ఎదుట ఏకరువు పెట్టారు. ఇంకో పురుష అధికారి అయితే ఆయన సొంత మరదలు అనుకుంటాడో ఏమో తెలియదు కానీ కొంత మంది మహిళా కార్యదర్శులను ' ఏ అమ్మాయి...' అని పిలవడం మితిమీరిన పలకరింపులతో మహిళా కార్యదర్శులను మనస్సును గాయపర్చేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఆ ఇద్దరు అధికారుల అహంకార పూరిత వైఖరి వల్ల తమను ఏ మాత్రం లెక్క చేయకపోవడం నిజంగా తమకు జీవితంపైనే విరక్తి కలిగిస్తోందని, తమ మనోభావాలు దెబ్బతీస్తున్నారని మీడియా ముందు కొందరు వాపోయారు.

## మణుగూరు కోర్టును సందర్శించిన హైకోర్టు జస్టిస్ డాక్టర్ రాధారాణి

**కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జస్టిస్, జిల్లా జడ్జి**

**బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సమస్యలపై జస్టిస్‌కు వినతి**




<u>మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:</u> మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు జస్టిస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ డాక్టర్ రాధారాణి, ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్‌లు ఆదివారం సందర్శించి పరిశీలించారు. తొలుత మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు, బార్ అసోషియేషన్ అధ్యక్షులు కుర్మ విజయరావులు జస్టిస్ డాక్టర్ రాధారాణికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ డాక్టర్ రాధారాణి మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జ్యూడిషియల్ అధికారులు రామారావు, దీప, అసోషియేషన్ సభ్యులు చిర్ర రవి, రామ్మోహన్‌రావు, శైలజా, అశోక్, కందిమల్ల నర్సింహారావు, రాంకోటయ్య, కిషన్‌రావు, చోక్కయ్య, కవిత, సావిత్రి, సంధ్య, విజయలక్ష్మి, వాసవి, లావణ్య, భాస్కర్, నగేష్‌కుమార్, సాంబ, సర్వేశ్వరరావు, రవి, నాగార్జునరెడ్డి, మణుగూరు, అశ్వాపురం సీఐలు ముత్యం రమేష్, శ్రీనివాస్, ఎస్సై రాజ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**ఆర్టీసీ జిల్లా వైద్య అధికారి జి.నర్సింహారావు**

<u>మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్27:</u> ఆరోగ్యం పట్ల ఆర్టీసీ ఉద్యోగులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందులో భాగంగానే ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు మెగా హెల్త్ ఛాలెంజ్ ఇన్ కార్యక్రమంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తొలుత ఆరోగ్య అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎం టి.స్వామి, సత్యనారాయణ, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కోర్టు భవనాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జస్టిస్ రాధారాణి

<u>కొత్తగూడెం లీగల్, నవంబర్ 27 - ప్రభాతవార్త:</u>



నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని రామవరం రోడ్డు మిలియన్ క్వార్టర్స్ వెనకాల తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్టుపోలియో జడ్జి డాక్టర్ రాధారాణి ఆదివారం పరిశీలించారు. మొత్తం కోర్టు నిర్మాణానికి పదెకరాల స్థలం కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్, బార్ అద్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, జూనియర్ సివిల్ జడ్జి రామారావు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దీప, ఎంఆర్‌వో రామకృష్ణ, సీనియర్ న్యాయవాది రమేష్‌కుమార్ మక్కడ్, పాతూరి విఠల్, జుడీషియల్ స్టాఫ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్

సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్: 8008003364
బ్యూరో చీఫ్
సెల్: 9059102555